# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 16, మార్చి 2026 | 16 పేజీలు




# బల్దియాలో.. డీజిల్ మంటలు

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో డీజిల్ వినియోగం పేరుతో భారీ అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు నగరంలో కలకలం రేపుతున్నాయి. క్షేత్రస్థాయిలో వాహనాలు తిరిగిన వాటికి రికార్డుల్లో చూపిస్తున్న బిల్లులకు అస్సలు పొంతన లేకపోవడమే ఈ అనుమానాలకు ప్రధాన కారణమనే వార్తలు వినిపిస్తున్నాయి..డీజిల్ బిల్లుల వ్యవహారం రోజురోజుకు కొత్త అనుమానాలకు తావిస్తోంది.. డీజిల్ వినియోగం పేరుతో గతంలో భారీగా నకిలీ బిల్లులు తయారయ్యాయని ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో కార్పొరేషన్ వాహనాల వినియోగం, డీజిల్ ఖర్చుల మధ్య భారీ వ్యత్యాసం ఉందనే చర్చ నగరంలో మొదలైంది. వాహనాలు పని చేసిన వాటికంటే ఎక్కువగా డీజిల్ బిల్లులు చూపిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు...

## బిల్లుల మాయా జాలం కోట్లల్లో స్కాం...?

### వాహనాల లెక్కల్లో గోల్‌మాల్..?

కార్పొరేషన్ పరిధిలో చెత్త సేకరణ వాహనాలు, ట్రాక్టర్లు, టిప్పర్లు, జేసీబీలు, ఇతర యంత్రాలు కలిపి పదుల సంఖ్యలో వాహనాలు పనిచేస్తున్నాయి.నగరంలోని వివిధ డివిజన్లలో రోజూ చెత్త సేకరణ, డ్రైనేజీ పనులు, నిర్మాణ పనుల కోసం ఈ వాహనాలను ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే వాస్తవంగా పని చేస్తున్న వాహనాల సంఖ్య, వాటి వినియోగం గురించి ప్రస్తుతం పారదర్శకంగా ఉన్నప్పటికీ,గతంలో ఏం జరిగింది అనే దాని విషయమై స్పష్టమైన వివరాలు బయటకు




2 లో..



# సింగరేణికి గడ్డు కాలమా?

బొగ్గు సామ్రాజ్యంపై భవిష్యత్తు మేఘాలు

తగ్గుతున్న నిల్వలు..

పెరుగుతున్న ఖర్చులు..

మారుతున్న ఇంధన విధానాలు

రానున్న పదేళ్లు సింగరేణి భవిష్యత్తును నిర్ణయిస్తాయా?

**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో కీలక స్థానాన్ని సంపాదించిన సింగరేణి బొగ్గు గనులు మరో కీలక మలుపు దశలోకి ప్రవేశిస్తున్నాయా? ఒకప్పుడు వేలాది కార్మికులకు ఉపాధి కల్పించి, దేశ విద్యుత్ రంగానికి ఇంధనం అందించిన ఈ బొగ్గు సామ్రాజ్యం ఇప్పుడు కొత్త సవాళ్లను ఎదుర్కొంటుందనే చర్చలు మళ్లీ మొదలయ్యాయి.బొగ్గు నిల్వలు క్రమంగా

2 లో..

# కాంగ్రెస్‌కు తీరని లోటు

మాజీ మంత్రి జీవన్ రెడ్డి పార్టీ మారుతాడా?

పార్టీ మారుతారంటూ ప్రచారాలు

ఈనెల 25 తర్వాత కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తారని వదంతులు

వదంతులు నమ్మవద్దని కొట్టిపారేసిన జీవన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:** కొద్ది రోజుల నుండి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ మంత్రి జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తారని పార్టీ మారుతారని ప్రచారాలు తీవ్రమవుతున్నాయి. ఈనెల 25 తరువాత కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తారని సోషల్ మీడియాలో గత కొద్ది రోజుల నుండి




2 లో..




2 లో..

# ఆపరేషన్ క్రాక్‌డౌన్"

సైబర్ క్రైమ్ ముఠా గుట్టురట్టు

12 మంది నిందితుల అరెస్ట్

వివరాలు వెల్లడించిన సిపి గౌస్ ఆలం

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** ఆపరేషన్ క్రాక్‌డౌన్ లో భాగంగా ఒక భారీ వ్యవస్థీకృత నేర ముఠాను కరీంనగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సైబర్ మోసాలకు కీలకమైన "మ్యూల్ బ్యాంక్ ఖాతాలను" సృష్టించి సరఫరా చేస్తున్న ప్రధాన సూత్రధారితో సహా 12 మందిని టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. పట్టుబడిన నిందితులను వారం కమిషనరేట్ కేంద్రంలో సిపి గౌస్ ఆలం మీడియా ముందు హాజరు పరిచి వివరాలు వెల్లడించారు.కరీంనగర్ టూ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని క్రైమ్ నెంబర్ 84/2026, కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తులో భాగంగా విచారించగా ఈ ముఠా ఆగడాలు వెలుగులోకి వచ్చాయి. నిందితులు అమాయక వ్యక్తుల పేరుతో లేదా స్వయంగా వివిధ బ్యాంకుల్లో సేవింగ్స్ , కరెంట్ ఖాతాలను తెరిచేవారు. ఆ ఖాతాలకు

# బల్దియాలో డీజిల్ మంటలు

## మొదటి పేజీ తరువాయి..

రావడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**డీజిల్ వినియోగంపై ప్రశ్నలు :**

కార్పొరేషన్ రికార్డుల ప్రకారం ప్రతి నెల భారీ మొత్తంలో డీజిల్ కొనుగోలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. కానీ అదే సమయంలో కొన్ని వాహనాలు తరచుగా గ్యారేజీల్లోనే నిలిపివేస్తున్నారని, మరికొన్ని వాహనాలు నిరంతరం పని చేయడం లేదని స్థానికంగా చర్చ జరుగుతోంది. అలాంటప్పుడు అంత పెద్ద మొత్తంలో డీజిల్ ఎలా వినియోగమవుతోంది అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రతి వాహనానికి సాధారణంగా ఒక నిర్దిష్ట మైలేజ్ ఉంటుంది. వాహనం రోజుకు ఎంత దూరం తిరిగింది, ఎంత పని చేసింది అనే వివరాలు లాగ్ బుక్స్‌లో నమోదు చెయ్యాల్సి ఉంటుంది..అయితే ఆ లెక్కలు నిజంగా సరిపోతున్నాయా అన్నది ప్రధాన ప్రశ్నగా మారిందనే చెప్పుకోవచ్చు..కొంతమంది డ్రైవర్లు చెప్పే సమాచారం మేరకు రికార్డుల్లో ఉన్న లెక్కలు మధ్య వ్యత్యాసం ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి..

**లాగ్ బుక్స్ పరిశీలన అవసరం :**

ఈ వ్యవహారంపై మరింత స్పష్టత రావాలంటే కార్పొరేషన్‌కు చెందిన అన్ని వాహనాల లాగ్ బుక్స్, డీజిల్ బిల్లులు, వాహనాల వినియోగ వివరాలను సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గత ఐదు నుంచి ఏడు సంవత్సరాల డేటాను పరిశీలిస్తే అసలు విషయం బయటపడే అవకాశం ఉందని చెబుతున్నారు.ఏది ఏమైనా రాబోయే రోజుల్లో బల్దియాలో మొదలైన డీజిల్ బిల్లుల మంటల్లో అవినీతి పరులైన వారి లెక్కలు కాలనున్నాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేయడం గమనార్హం. ఎవరా అధికారి,ఏమిటి ఆ కహానీ...డీజిల్ బిల్లుల విషయంలో ఒత్తిడి తెస్తున్న అధికారి, అతని వెనక ఉన్న నేత ఎవరు...?మరిన్ని ఆసక్తికర వివరాలు.. రేపటి ప్రభాతవార్త వార్త సంచికలో....

# కాంగ్రెస్‌కు తీరని లోటు

## మొదటి పేజీ తరువాయి..

ప్రచారాలు జరుగుతున్నాయి. సీనియర్ నాయకులు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి గత నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో శాసనసభ్యులుగా మంత్రిగా ఎమ్మెల్సీగా అనేక పదవులలో ప్రజలకు సేవలు అందించి నియోజకవర్గం అభివృద్ధి కాకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి రాష్ట్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ ఉనికిని కాపాడిన జీవన్ రెడ్డికి తన చివరి దశలో కాంగ్రెస్ పార్టీ తీవ్ర అన్యాయం చేసిందని పలువురు గుసగుసలాడుతున్నారు. 2023 శాసనసభ ఎన్నికలలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బి ఆర్ ఎస్ పార్టీ నుండి గెలుపొంది కొద్ది రోజుల తర్వాత కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నారని తెలియడంతో ఈ విషయాన్ని మాజీ మంత్రి జీవన్ రెడ్డి తీవ్రంగా ఖండించి పార్టీలో చేర్చుకోవద్దని అధిష్టానానికి తెలిపాడు ఇట్టి విషయాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా తీసుకోకుండానే జీవన్‌రెడ్డినీ సంప్రదించకుండానే జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హైదరాబాదు వెళ్లి సీఎం రేవంత్ రెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నాడు ఈ విషయం జీవన్ రెడ్డి తెలియడంతో పార్టీలో చేర్చుకోవద్దని తెలిపినప్పటికీ నాకు తెలియకుండానే కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తూ సంజయ్కుమార్ చేరికను వ్యతిరేకించాడు సంజయ్ కుమార్ మాత్రం పార్టీలో చేరలేదని నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి తో కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నానని తెలుపుతూ కాంగ్రెస్తో సంబంధం పెట్టుకొని ఉంటున్నాడు. అంతే కాకుండా జగిత్యాల నియోజకవర్గం లో నామినేటెడ్ పదవుల విషయంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులకు ఇవ్వాలని తెలుపగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తన వర్గానికి చెందిన వ్యక్తులకు పదవులు ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరడం ఇద్దరు కోరడంతో పదవులు ఎవరికి ఇవ్వకుండానే పెండింగ్లో పెట్టడంతో పాటు అనేక విషయాలలో సంజయ్ కుమార్ చెప్పిన వాటికే కాంగ్రెస్ అధిష్టానం జై కొట్టడం జీవన్ రెడ్డి చెప్పిన వాటికి సక్రమంగా పనులు కాకపోవడం కొంతవరకు జీవన్ రెడ్డి తీవ్ర మనోవేదనకు గురవుతున్నాడు. అంతేకాకుండా మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికలలో 50 కౌన్సిలర్ టికెట్లు నాకే కావాలనే జీవన్ రెడ్డి కోరడం సగం సగం ఇస్తామని కాంగ్రెస్ అధిష్టానం తెలుపడం ఇద్దరి మధ్య తీవ్ర చర్చలు జరగడం జీవన్ రెడ్డి ఒప్పుకోకపోవడంతో సంజయ్ కుమార్ కి బి పార ములు అప్పగించడం ఇందులో మాజీ మంత్రి జీవన్ రెడ్డి తీవ్ర నిరాశ గురీ కావడం జరిగింది . దీంతో మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ లో ఉంటూ గతంలో కౌన్సిలర్ లుగా పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులతో పోటీ చేయించి ఇండిపెండెంట్ గా గుర్తులు రావడంతో వారికి ప్రచారం చేసి గెలిపించుకోవడం జరిగింది ఇట్టి విషయాలు అధిష్టానం కాంగ్రెస్ పార్టీ ని కాదని స్వతంత్రులు మద్దతు ఇచ్చి గెలిపించుకున్నాడని కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేశాడని జీవన్ రెడ్డి వ్యతిరేకంగా ఉన్న వ్యక్తులు ఫిర్యాదులు చేయడంతో అధిష్టానం జీవన్ రెడ్డి పై కొంత గుర్రుగా ఉన్నది. మున్సిపల్ ఎన్నికలలో జీవన్ రెడ్డి నిలబెట్టిన అభ్యర్థులు గెలవడం చైర్మన్ పదవి నేను చెప్పిన వారికి ఇవ్వాలని జీవన్ రెడ్డి అధిష్టానాన్ని కోరడం అలాగే ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నేను చెప్పిన వ్యక్తికి మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వాలని తెలుపడం ఇద్దరి మధ్య చైర్మన్ పదవి తీవ్ర పోటీ పెరగడంతో అధిష్టానం సంజయ్ కుమార్ చెప్పిన సమయంలో వాణి కే చైర్మన్ పదవి ఇవ్వడం జరిగింది. దీంతో మాజీ మంత్రి జీవన్ రెడ్డి తీవ్ర నిరాశకు గురై మీడియా సమావేశం ఏర్పాటు చేయడంతో పాటు పలువురితో, కాంగ్రెస్ పార్టీ లో ఉండాల వద్ద నాకేయడం లేదని కాంగ్రెస్ పార్టీ నాకు తగిన గౌరవం గుర్తింపు ఇవ్వడం లేదని ఆవేదనకు గురై మదనపడుతూ ఉన్నాడు. అప్పటినుండి ఇప్పటివరకు కాంగ్రెస్ అధిష్టానం జీవన్ రెడ్డిని పిలవడం గాని సంప్రదించడం కానీ హైదరాబాద్ రమ్మని బుజ్జగించడం గాని ఎలాంటి సంప్రదింపులు చేయకపోవడంతో జీవన్ రెడ్డి కొంత నిరాశా నీ స్రోపలతో ఉన్నాడని వేరే పార్టీ మారుతారని ప్రచారం తీవ్రంగా జరుగుతుంది అంతేకాకుండా ఈనెల 25న కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తారని చూచాయగా టిఆర్ఎస్ పార్టీలోకి వెళతాడని సోషల్ మీడియాతో పాటు పలువురు గుసగుసలాడుతున్నారూ. ఇట్టి విషయాలపై మాజీ మంత్రి జీవన్ రెడ్డిని సంప్రదించగా ఇవన్నీ వదంతులని ఇప్పుడు పార్టీకి రాజీనామా చేయడం కానీ వేరే పార్టీలోకి వెళ్లడం గాని ఇంకా నిర్ణయించుకోలేదని ఏదైనా ఉంటే మొదట కార్యకర్తలతో మాట్లాడటం తో పాటు మీడియా మిత్రుల కు తెలుపుతానని ఎ లాంటి వదంతులు నమ్మవద్దని పేర్కొన్నారు




# ఆపరేషన్ క్రాక్‌డౌన్"

## మొదటి పేజీ తరువాయి..

సంబంధించిన పాస్‌బుక్స్, ఏటీఎం కార్డులు, సిమ్ కార్డులను పైస్థాయి సైబర్ నేరగాళ్లకు విక్రయించేవారు. ఈ ఖాతాల ద్వారా సైబర్ మోసాలకు గురైన బాధితుల డబ్బును చేతులు మార్చడం , ఉపసంహరించుకోవడం చేసేవారని సీపీ తెలిపారు. కేసు విచారణలో భాగంగా దర్యాప్తు చేస్తున్న పోలీసులు ప్రధాన నిర్వాహకుడు రాజేశ్వర్ రెడ్డి తో పాటు కరీంనగర్‌కు చెందిన మరో 11 మంది సహచరులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో ముదుగుంటి రాజేశ్వర్ రెడ్డి( 22) భగత్‌నగర్, నందగిరి సాయి వర్ధన్( 22) కిసాన్‌నగర్, కాలిదాస్ కౌశిక్,( 23) ధోబీవాడ, ములంకుల రాజ్‌కుమార్( 23) కట్టరంపూర్, బండి సాయి కృష్ణ, (26) కన్నాపూర్, శంకరపట్నం అడవెల్లి సాయి కార్తిక్ (23) విద్యానగర్, మీర్ జామీ ఉద్దీన్( 22 ) మహమ్మద్ జవాద్ ఖాన్( 23) సవరన్ స్ట్రీట్ , సర్దార్ దల్జీత్ సింగ్ (23) కోతిరాంపూర్, పల్లెర్ల అజయ్( 24) వెంకట్రావుపల్లి, లక్ష్మీ ్మపూర్ (), రామడుగు నిర్మల్ల శివ( 23) మారుతినగర్, దిద్దీ సాయి చరణ్( 22) రుక్మాపూర్, చొప్పదండి కి చెందిన వారు ఉన్నారు.

ఈ ముఠా సభ్యులు కేవలం ఒక్క కేసులోనే కాకుండా, కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని వన్ టౌన్ టూ టౌన్ పరిధిలోని తొమ్మిది కేసుల్లో ప్రమేయం ఉన్నట్లు నిర్ధారించారు. వీరి వద్ద నుండి కీలక పత్రాలు, బ్యాంక్ కిట్లు ఇతర సాక్ష్యాలను స్వాధీనం చేసుకుని నిందితులను కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు.

సమర్థవంతంగా పనిచేసి ఈ అంతరాష్ట్ర ముఠాను పట్టుకున్న కరీంనగర్ టౌన్ ఏసీపీ వెంకటస్వామి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి, ఎస్సైలు శ్రీనాథ్ , పోచయ్య , సైబర్ క్రైమ్ ఎస్సై అనిల్ , కానిస్టేబుల్ అనిల్, సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ నుండి వసీం , ఖాజా పాషా , రవి , వెంకటేష్, త్రి టౌన్ లకు చెందిన హెడ్ కానిస్టేబుల్ కృష్ణా రెడ్డి , శ్రీనివాస్ ,శంకర్ , లక్ష్మణ్ , కానిస్టేబుళ్లు సాయి కృష్ణ , అభినవ్ పోలీస్ అధికారులను, సిబ్బందిని సి పి గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు.

# సింగరేణికి గడ్డు కాలమా?

## మొదటి పేజీ తరువాయి..

తగ్గుతున్నాయన్న అంచనాలు, పాత భూగర్భ గనులు మూసివేత దశకు చేరుకోవడం, మరోవైపు ప్రపంచవ్యాప్తంగా పునరుత్పాదక ఇంధనాలపై పెరుగుతున్న దృష్టి!!ఈ పరిణామాలు సింగరేణి భవిష్యత్తుపై ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. పరిశ్రమ నిపుణులు, కార్మిక సంఘాలు, స్థానిక ప్రజలు ఇప్పుడు ఒకే ప్రశ్న వేస్తున్నారు!!రానున్న పదేళ్లలో సింగరేణి పరిస్థితి ఎలా ఉండబోతోంది?"బొగ్గుతో ప్రారంభమైన శతాబ్దపు ప్రయాణంసింగరేణి చరిత్రకు వందేళ్లకు పైగా ఉంది. హైదరాబాద్ రాష్ట్ర కాలంలో ప్రారంభమైన ఈ బొగ్గు తవ్వకాల సంస్థ, స్వాతంత్రం తర్వాత క్రమంగా విస్తరించి దేశంలోనే ప్రముఖ బొగ్గు ఉత్పత్తి సంస్థగా ఎదిగింది.

తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో విస్తరించిన గనులు లక్షల టన్నుల బొగ్గును దేశానికి అందించాయి.

ఈ బొగ్గే రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ప్రధాన ఇంధనంగా నిలిచింది.సింగరేణి గనుల చుట్టూ పుట్టిన పట్టణాలు కూడా కాలక్రమేణా పెద్ద ఆర్థిక కేంద్రాలుగా ఎదిగాయి. గోదావరిఖని, బెల్లంపల్లి, మంథని, కొత్తగూడెం వంటి ప్రాంతాల్లో వేలాది కుటుంబాలు ఈ గనులపై ఆధారపడి జీవిస్తున్నాయి.

తగ్గుతున్న బొగ్గు నిల్వలుఇప్పుడీ బొగ్గు సామ్రాజ్యం ముందు ఒక ప్రధాన సవాల్ నిలిచింది!!నిల్వల తగ్గుదల.సింగరేణిలోని పలు పాత భూగర్భ గనులు ఇప్పటికే మూసివేయబడ్డాయి. ఇంకా పనిచేస్తున్న కొన్ని గనుల్లో కూడా బొగ్గు నిల్వలు తగ్గుతున్నాయని అధికారులు చెబుతున్నారు. భూగర్భ గనుల్లో బొగ్గు తవ్వకం క్రమంగా కష్టతరంగా మారుతోంది.భూమి లోతుల్లోకి వెళ్తున్న కొద్దీ తవ్వకం ఖర్చులు పెరుగుతున్నాయి.

కార్మికుల భద్రత కోసం అవసరమైన సాంకేతిక పరికరాలు, గాలి ప్రసరణ వ్యవస్థలు, నీటి తొలగింపు ఏర్పాట్లు!!ఇవి వ్యయాన్ని మరింత పెంచుతున్నాయి.భూగర్భ గనుల నుంచి ఓపెన్‌కాస్ట్ వైపు మార్పుఒకప్పుడు సింగరేణిలో ప్రధానంగా భూగర్భ గనులే ఉండేవి. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది. భారీ యంత్రాలతో భూమిని పైభాగం నుంచి తొలగించి బొగ్గును తవ్వే ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులు ఎక్కువయ్యాయి.ఇవి ఉత్పత్తి పరంగా వేగంగా ఫలితాలు ఇస్తున్నప్పటికీ, పర్యావరణంపై ప్రభావం ఎక్కువగా ఉంటుంది. పెద్ద ఎత్తున భూమి తొలగింపు, అటవీ ప్రాంతాల నష్టం, భూసేకరణ సమస్యలు!!ఇవి తరచూ వివాదాలకు దారితీస్తున్నాయి.

కొన్ని గ్రామాల్లో ప్రజలు ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా నిరసనలు కూడా చేపట్టారు. భూములు కోల్పోవడం, నీటి వనరులు తగ్గిపోవడం, గాలి కాలుష్యం పెరగడం వంటి సమస్యలను వారు ప్రస్తావిస్తున్నారు.పాత గనుల మూసివేత భయంనిపుణుల అంచనా ప్రకారం రానున్న 10-15 సంవత్సరాల్లో సింగరేణిలోని పలు పాత భూగర్భ గనులు పూర్తిగా మూసివేయబడే అవకాశం ఉంది.ఒక గని మూసివేయడం అంటే కేవలం ఒక పరిశ్రమ కార్యకలాపం ఆగిపోవడం మాత్రమే కాదు. దానికి ఆధారపడి ఉన్న వందలాది కుటుంబాల జీవన విధానంలో కూడా పెద్ద మార్పు వస్తుంది.గనుల చుట్టూ ఉన్న చిన్న వ్యాపారాలు, రవాణా రంగం, స్థానిక మార్కెట్లు!!ఇవి కూడా ప్రభావితమయ్యే అవకాశం ఉంది.ప్రపంచ ఇంధన రంగంలో మార్పులుసింగరేణి ఎదుర్కొంటున్న మరో సవాల్ ప్రపంచ ఇంధన రంగంలో జరుగుతున్న మార్పులు.ప్రపంచ దేశాలు ఇప్పుడు పునరుత్పాదక ఇంధనాల వైపు వేగంగా అడుగులు వేస్తున్నాయి.

సౌరశక్తి, వాయు శక్తి వంటి ప్రత్యామ్నాయ వనరుల వినియోగం పెరుగుతోంది.భారతదేశం కూడా 2070 నాటికి కార్బన్ న్యూట్రల్ లక్ష్యం సాధించాలని ప్రకటించింది. ఈ నేపథ్యంలో బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి భవిష్యత్తుపై కూడా చర్చ జరుగుతోంది.అయితే మరోవైపు విద్యుత్ అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో బొగ్గుకు డిమాండ్ పూర్తిగా తగ్గిపోదని పరిశ్రమ నిపుణులు చెబుతున్నారు.కార్మికుల్లో పెరుగుతున్న ఆందోళసింగరేణిలో పనిచేస్తున్న కార్మికుల సంఖ్య గతంతో పోలిస్తే తగ్గింది. కొత్త నియామకాలు పరిమితమయ్యాయి.

రిటైర్మెంట్ తర్వాత ఖాళీ అయ్యే పోస్టులను కూడా వెంటనే భర్తీ చేయడం లేదని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి.ఈ పరిస్థితుల్లో కార్మికుల్లో భవిష్యత్తుపై ఆందోళన పెరుగుతోంది. ముఖ్యంగా యువ కార్మికులు తమ ఉద్యోగ భద్రతపై ప్రశ్నలు వేస్తున్నారు.సంఘాల డిమాండ్లుకార్మిక సంఘాలు సింగరేణి భవిష్యత్తుపై ప్రభుత్వం స్పష్టమైన విధానం ప్రకటించాలని కోరుతున్నాయి.వారి ప్రధాన డిమాండ్లు ఇవి:కొత్త గనుల ప్రారంభంఆధునిక సాంకేతికత ప్రవేశపెట్టడంకార్మిక నియామకాలు పెంచడంగనుల మూసివేతకు ముందే ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించడంసింగరేణి ముందు ఉన్న అవకాశాలుసవాళ్ల మధ్యలో కూడా సింగరేణికి అవకాశాలు లేకపోలేదు.కొత్త బొగ్గు నిల్వలను గుర్తించడం, అధునాతన యంత్రాలను వినియోగించడం, గనుల నిర్వహణలో సాంకేతికతను పెంచడం ద్వారా ఉత్పత్తిని కొనసాగించే అవకాశాలు ఉన్నాయి.అలాగే సింగరేణి ఇప్పటికే సౌర విద్యుత్ ప్రాజెక్టులలో కూడా పెట్టుబడులు పెట్టడం ప్రారంభిం చింది. భవిష్యత్తులో సంస్థను ఎనర్జీ కంపెనీగా విస్తరించే అవకాశాలపై కూడా చర్చ జరుగుతోంది.

ప్రభుత్వాల పాత్ర కీలకంసింగరేణి భవిష్యత్తు విషయంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నిర్ణయాలు కీలకం కానున్నాయి.బొగ్గు రంగంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కొత్త విధానాలు రూపొందించడం అవసరం. ముఖ్యంగా కార్మికుల ఉపాధి భద్రతను కాపాడుతూ పరిశ్రమను అభివృద్ధి చేసే మార్గాలను అన్వేషించాలి.రానున్న దశాబ్దం నిర్ణాయకంసింగరేణి బొగ్గు గనులు కేవలం ఒక పరిశ్రమ మాత్రమే కాదు!!తెలంగాణలో వేలాది కుటుంబాల జీవనాధారం. దశాబ్దాలుగా ఈ గనులు ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టాయి.

ఇప్పుడు మారుతున్న కాలానికి అనుగుణంగా సంస్థ కూడా కొత్త మార్గాలను అన్వేషించాల్సిన అవసరం కనిపిస్తోంది.పరిశ్రమ నిపుణుల అభిప్రాయం ప్రకారం రానున్న పదేళ్లు సింగరేణి భవిష్యత్తును నిర్ణయించే కీలక దశాబ్దం కావచ్చు. సరైన ప్రణాళికలు, సాంకేతిక మార్పులు, ప్రభుత్వ మద్దతు ఉంటే సింగరేణి మరో శతాబ్దం కూడా నిలబడగలదనే ఆశలు ఉన్నాయి.అయితే ఆ మార్పులు ఆలస్యమైతే ప్రస్తుతం వినిపిస్తున్న ఆందోళనలు మరింత తీవ్రమయ్యే ప్రమాదం కూడా ఉందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.

# పరిష్కారం లేకపోతే సమ్మెకు సిద్ధం

**-సింగరేణి అధికారుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి**

**-అధికారుల సంఘం హెచ్చరిక**

గోదావరిఖని ,ప్రభాతవార్త:



సింగరేణి అధికారుల సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని అధికారుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కాకపోతే ఆందోళన కార్యక్రమాలు తప్పవని హెచ్చరించారు.సింగరేణి అధికారుల సంఘం కేంద్ర సమావేశం ఆదివారం రామగుండం ప్రాంతంలోని ఇల్లందు క్లబ్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి సింగరేణిలోని పన్నెండు ప్రాంతాల నుంచి ప్రాంతీయ ఉపాధ్యక్షులు, అధికారులు పాల్గొన్నారు. సంఘం కేంద్ర అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్, ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సింహులు, ఉపాధ్యక్షుడు పొనుగోటి శ్రీనివాస్, ఖజాంచి ఇ. నరేష్ మాట్లాడుతూ అధికారుల సమస్యలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు.సింగరేణి అభివృద్ధి కోసం అధికారులు కుటుంబం, వ్యక్తిగత జీవితాన్ని పక్కనబెట్టి కష్టపడి పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఎండ, చలి, దుమ్ము వంటి ప్రతికూల పరిస్థితుల్లో పని చేస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పడుతున్నారని చెప్పారు. అయినప్పటికీ ఇటీవల కాలంలో అధికారులకు రావాల్సిన అనేక ప్రయోజనాలు అమలు కాకపోవడం వల్ల వారు తీవ్ర నిరాశకు గురవుతున్నారని తెలిపారు.బొగ్గు సంస్థలలో అమలవుతున్న జీతాల మెరుగుదల సింగరేణిలో ఇప్పటికీ అమలు చేయలేదని తెలిపారు. ప్రతిభ ఆధారిత చెల్లింపులు గత రెండు ఆర్థిక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఇతర సంస్థలలో చెల్లింపులు జరిగినప్పటికీ సింగరేణిలో మాత్రం ఇప్పటికీ అందలేదని చెప్పారు. దీంతో అధికారులు, వారి కుటుంబ సభ్యుల్లో ఆందోళన నెలకొందని వివరించారు.ప్రయాణ భత్యాలు, దూరవాణి ఖర్చులు, కళ్లద్దాల ఖర్చులు వంటి నిబంధనల సవరణలు కూడా అమలు చేయలేదని ఆరోపించారు. ఇతర బొగ్గు సంస్థలలో అమలు చేస్తున్న పదోన్నతి ఉత్తర్వులు కూడా సింగరేణిలో అమలు కాకపోవడం వల్ల అధికారులు నిరుత్సాహానికి గురవుతున్నారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కొన్ని సంక్షేమ పథకాలు సింగరేణి అధికారులకు వర్తింపచేయకపోవడం పట్ల కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. క్రమశిక్షణా చర్యల ప్రక్రియలు ఆలస్యమవుతున్నాయని, పదోన్నతులకు సంబంధించిన అనేక సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని పేర్కొన్నారు.ఈ సమస్యల పరిష్కారం కోసం అనేకసార్లు యాజమాన్యాన్ని, ప్రజాప్రతినిధులను కలసి వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం లేకపోయిందని సంఘం నాయకులు తెలిపారు. గతంలో నల్ల గుర్తులు ధరించి నిరసన తెలిపినట్లు పేర్కొన్నారు. యాజమాన్యం హామీ ఇవ్వడంతో చేపట్టిన నిరాహార దీక్షలను వాయిదా వేసినట్లు వివరించారు.ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి అధికారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఈ నెల 16న సమ్మె నోటీసు ఇస్తామని, అనంతరం 31లోపు ఎప్పుడైనా సమ్మెకు దిగే పరిస్థితి ఏర్పడవచ్చని హెచ్చరించారు.ఈ సమావేశంలో వివిధ ప్రాంతాల ఉపాధ్యక్షులు, అధికారులు పాల్గొన్నారు.

## మల్యాల క్రాస్ రోడ్ వద్ద దొంగల హల్ చల్

మల్యాల/ప్రభాతవార్త:

మల్యాల క్రాస్ రోడ్ గల ఇళ్లలో జరిగిన దొంగతనాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు, బండారి అరుణకు చెందిన ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తుతెలియని దొంగలు ప్రవేశించి ఇంటిలోనే కప్ బోర్డ్స్ తెరిచి బంగారు ఆభరణాలు కొంత నగదు మొత్తం రూ,30,500 విలువ గల సొత్తును దొంగిలించారని బాధితురాలు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు, అంతేకాకుండా టీ హోటల్ లో కిటికీ పగలగొట్టి షాపు సామాగ్రిని కూడా దొంగతనానికి పాల్పడ్డారని ఈ మేరకు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

## క్వారీలో ప్రమాదం..

## బండరాళ్ల మధ్య చిక్కి ప్రొక్లైన్ ఆపరేటర్ మృతి

**-పుట్టెడు దుఃఖంలో భార్య శైలజ**

**-పోలీసు కేసు నమోదు.. దర్యాప్తు**

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామ శివారులోని శ్రీ వెంకటేశ్వర స్టోన్స్ క్రషర్‌లో జరిగిన ప్రమాదంలో ఒక ప్రొక్లైన్ ఆపరేటర్ దురదృష్టవశాత్తూ మృతి చెందాడు.ధర్మారం మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన తోట రాజశేఖర్ రెడ్డి (30) ఈ క్వారీలో ప్రొక్లైన్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తుండగా,ఒక్కసారిగా క్వారీలోని బండరాళ్లు కిందికి జారడంతో అదుపుతప్పి వాటి మధ్యలో పడిపోయాడు.ఈ ప్రమాదంలో రాజశేఖర్ రెడ్డి తలకు,శరీర భాగాలకు తీవ్రమైన గాయాలవ్వడంతో అతను అక్కడికక్కడే స్పృహ తప్పి పడిపోగా,గమనించిన క్రషర్ యజమాని మంద చందన్ కుమార్ వెంటనే అతడిని చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అయితే ఆసుపత్రిలో పరీక్షి ంచిన వైద్యులు రాజశేఖర్ రెడ్డి అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు.మృతుడికి వివాహమైనా సంతానం లేరని సమాచారం.తన భర్త మరణంపై ఎలాంటి అనుమానాలు లేవని మృతుని భార్య తోట శైలజ పోలీసులకు ఫిర్యాదు చేయగా, జూలపల్లి ఎస్సై సిహెచ్. సనత్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.మృతుని కుటుంబంలో ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది.



## కోటిలింగాల వద్ద

## యువకుడి మృతదేహం లభ్యం

**-గొల్లపల్లి మండలం చిలువకోడూరు యువకుడిగా గుర్తింపు**

గొల్లపల్లి, ప్రభాతవార్త:



కుటుంబ సభ్యుల మధ్య ఏర్పడిన మనస్పర్థల కారణంగా శుక్రవారం ఇంటి నుంచి వెళ్లిన యువకుడి మృతదేహం వెలగటూర్ మండలంలోని కోటిలింగాల గోదావరి పుష్కర ఘాట్ల వద్ద ఆదివారం లభ్యమయ్యింది. గొల్లపల్లి మండలం చిలువకోడూరుకు చెందిన కాన్పెల్లి రాము (26)గా గుర్తించారు.గొల్లపల్లి ఎస్సై కృష్ణసాగర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం చిలువకోడూరు గ్రామానికి చెందిన కాన్పెల్లి బక్కవ్వకు రామ్, లక్ష్మణ్ ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆమె భర్త అనారోగ్యంతో కొద్దిరోజుల క్రితం మృతి చెందగా, అప్పటి నుంచి బక్కవ్వ కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తోంది.కుటుంబ సభ్యుల మధ్య ఏర్పడిన మనస్పర్థల కారణంగా రాము శుక్రవారం ఉదయం ఇంటి నుంచి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయాడు. రాత్రి వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఎలాంటి సమాచారం లభించలేదు.ఆదివారం ఉదయం కోటిలింగాలలోని గోదావరి పుష్కర ఘాట్ల వద్ద ఓ మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించగా అది రాముదేనని కుటుంబ సభ్యులు గుర్తించారు.మృతుడి తమ్ముడు లక్ష్మణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మానేరు వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లను జమ్మికుంట పోలీసులు పట్టుకున్నారు. జమ్మికుంట సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం జమ్మికుంట పట్టణంలో తన సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద టీఎస్ 02 ఎఫ్ సి 6119, ట్రాలీ నంబర్ ఎఫ్/ఆర్, టీఎస్ 02 యుసి 3115, ట్రాలీ నంబర్ ఎఫ్/అర్ గల ట్రాక్టర్లలో వీణవంక మండలం కొండపాక గ్రామానికి చెందిన రాచర్ల సాగర్,జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన చిలుక అన్వేష్ అనే వ్యక్తులు మానేరు వాగు నుండి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## కొండగట్టు దేవస్థానం భూమి ఆక్రమించిన వ్యక్తిపై కేసు నమోదు

మల్యాల /ప్రభాతవార్త:

మల్యాల మండలం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కు చెందిన గుట్ట దిగువ లో గల సర్వేనెంబర్ 380/సి లో గల రెండు గంటల భూమిని ఆక్రమించి ముత్యంపేట గ్రామానికి చెందిన నల్లగొండ నరసయ్య అనే వ్యక్తి నిర్మాణ పనులు చేపడుతున్నారని, ఆదివారం కొండగట్టు ఆలయ ఈవో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు,

## కమలాపూర్ మండలంలో కరెంట్ మోటార్ల వైర్ చోరీ

**-25 మంది రైతులకు రూ 75వేల నష్టం**

**-అధికారులు స్పందించి న్యాయం చేయాలి:రైతులు**

కమలాపూర్: ప్రభాతవార్త:





కమలాపూర్ మండలం కానిపర్తి గ్రామ శివారులోని ఎస్ఆర్ఎస్పి కేనాల్ కు అమర్చిన 25 మంది రైతుల వ్యవసాయ కరెంట్ మోటార్ల కరెంటు వైర్ గుర్తుతెలియని దొంగలు ఎత్తుకెళ్లారు. ఈ ఘటనతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. రైతులు మాట్లాడుతూ, ఆరుగాలం కష్టపడి వేల రూపాయలు పెట్టుబడి పెట్టి వరి పంట వేసి, పంట నిండు పొట్టకు ఉన్న దశలో గుర్తు తెలియని వ్యక్తులు మోటార్ స్టాటర్ నుండి 25 మీటర్ల కరెంట్ మోటార్ కు వెళ్లే కరెంటు వైర్ ను ఎత్తుకెళ్లారని తెలిపారు. ఒక్కో రైతుకు సుమారు రూ 3000 వేల నష్టం వాటిల్లిందని, అందరవి కలిపి మొత్తం రూపాయలు 75వేల నష్టం వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.పంట పొలాల్లో కరెంట్ వైర్ల దొంగతనాలు పెరిగిపోతున్నాయని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులు తెలిపారు. ఈ సంఘటనపై అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

## రామగుండంలో రోడ్డు ప్రమాదం

**-క్షతగాత్రుని కాపాడిన ఎమ్మెల్యే, మేయర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో ( గోదావరిఖని క్రైమ్), ప్రభాతవార్త:



రామగుండం మున్సిపల్ చౌరస్తా వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు గాయపడ్డారు. మంచిర్యాల నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న యాష్ లారీ, గోదావరిఖని నుండి ఆర్టీసీ బస్టాండ్ వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై ఉన్న వ్యక్తి కుడి కాలిపై నుండి లారీ టైర్లు వెళ్లడంతో తీవ్ర గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మేయర్ మహంకాళి స్వామి ప్రమాదాన్ని గమనించి వెంటనే స్పందించారు. హుటాహుటిన అక్కడకు చేరుకున్న వారు, ట్రాఫిక్ ఎస్ఐ జి. హరి శేఖర్ సహకారంతో క్షతగాత్రుని పోలీస్ వాహనంలో ఎక్కించి, చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కాపాడారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి క్షతగాత్రుని ప్రాణాలను కాపాడిన ప్రజాప్రతినిధులు మరియు పోలీసుల చర్యపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**జమ్మికుంట రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని ఓ వ్యక్తి రైలు కింద పడి మృతి చెందాడు. సుమారు 35 సంవత్సరాల వయస్సు ఉన్న ఈ వ్యక్తి రైల్వే పట్టాలపై తలపెట్టి పడుకోవడంతో రైలు దూసుకెళ్లి తల, శరీరం వేర్వేరుగా పడిపోయాయి. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేశారు.మృతుడి వివరాలు తెలియాల్సి ఉంది.

## మల్యాల క్రాస్ రోడ్ వద్ద దొంగల హల్ చల్

మల్యాల/ప్రభాతవా

మల్యాల క్రాస్ రోడ్ గల ఇళ్లలో జరిగిన దొంగతనాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు, బండారి అరుణకు చెందిన ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తుతెలియని దొంగలు ప్రవేశించి ఇంటిలోనే కప్ బోర్డ్స్ తెరిచి బంగారు ఆభరణాలు కొంత నగదు మొత్తం రూ,30,500 విలువ గల సొత్తును దొంగిలించారని బాధితురాలు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు, అంతేకాకుండా టీ హోటల్ లో కిటికీ పగలగొట్టి షాపు సామాగ్రిని కూడా దొంగతనానికి పాల్పడ్డారని ఈ మేరకు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు,

## విద్యుత్ అంతరాయాల నివారణకు ఎమర్జెన్సీ రీస్టోరేషన్ టీమ్ వాహనాలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..



ప్రకృతి విపత్తులైన భారీ వర్షాలు, ఈదురు గాలులు, సాంకేతిక కారణాల వల్ల విద్యుత్ సరఫరాలో ఏర్పడే అంతరాయాలను తగ్గించి వినియోగదారులకు త్వరితగతిన సేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని జగిత్యాల సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ బి. సుదర్శనం తెలిపారు. ఈ మేరకు సర్కిల్ పరిధిలో ఎమర్జెన్సీ రీస్టోరేషన్ టీమ్) వాహనాలను, టీం ను కూడా వినియోగిస్తున్నామని వెల్లడించారు.అదేవిధంగా సబ్‌డివిజన్ స్థాయిలో 9 వాహనాలను సిద్ధంగా ఉంచి అత్యవసర పరిస్థితుల్లో వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. ఈ వాహనాల్లో విద్యుత్ లైన్ల మరమ్మత్తులకు అవసరమైన కండక్టర్లు, ఇన్సులేటర్లు, కేబుల్స్, టూల్స్ తదితర మెటీరియల్ ముందుగానే అందుబాటులో ఏర్పాటు చేసుకొని ,వాహనాలకు ఏర్పాటు చేయడంతో సమస్య ఏర్పడిన ప్రాంతానికి బృందాన్ని వెంటనే పంపించి వేగంగా సమస్యను పరిష్కరిస్తున్నామనిఎస్ ఈ వివరించారు.ఈ ఎమర్జెన్సీ రీస్టోరేషన్ టీమ్ వాహనాల ద్వారా హఠాత్తుగా సంభవించే సమస్యలను పరిష్కరించడంలోఎంతగానో దోహదపడుతూన్నాయని చెప్పారు . ఈఆర్టీ వాహనాల పై 1912 అని టోల్ ఫ్రీ నంబర్ ముద్రించి కూడా ఉంటుందని, ఎటువంటి సమస్యలకైనా 1912 నంబర్ లో సంప్రదిచాలి అని కోరారు , 24/7 ఈ టోల్ ఫ్రీ నంబర్ పనిచేస్తుందని వివరించారు . విద్యుత్ అంతరాయాలను తగ్గించి వినియోగదారులకు మెరుగైన నాణ్యమైన సేవలు అందించడంలో సంస్థ మరింత సమర్థవంతంగా పనిచేస్తోందని ఎస్ఈ వెల్లడించారు.

## క్యాంప్ లో సమస్యలు పరిష్కరించాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల ఇంటర్మీడియట్ పరీక్షాపత్రాల మూల్యాంకనకేంద్రంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 ఆధ్వర్యంలో ఇంటర్ బోర్డు స్టేట్ అబ్జర్వర్ శశిధర్ కు వినతిపత్రం అందించారు. క్యాంపులో ఉన్న వసతులను పరిశీలించేందుకు అబ్జర్వర్ ఆదివారం జగిత్యాల కేంద్రాన్ని సందర్శించారు. క్యాంపులో నెలకొన్న సమస్యలను ఈ సందర్భంగా అధ్యాపకులు అబ్జర్వర్ దృష్టికి తీసుకువచ్చారు. సిబ్బందికి సరిపడినన్ని మూత్రశాలలను ఏర్పాటుచేయాలని, రక్షి తత్రాగునీటి వసతిని, మధ్యాహ్నభోజనం చేసేందుకు అవసరమైన వసతులు కల్పించాలని కోరారు. అధ్యాపకులకు అవసరమైన నిష్పత్తిలో సహాయ సిబ్బందిని ఏర్పాటుచేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. పరీక్షాపత్రాలను అదనంగా మూల్యాంకనం చేయించడం వల్ల సమయాభావం కారణంగా పొరపాట్లుదొర్లి విద్యార్థులకు అన్యాయం జరిగే అవకాశం ఉన్నందున నిబంధనలమేరకే పత్రాలను మూల్యాంకనం చేపించాలని కోరారు. కార్యక్రమంలో సంఘ జిల్లాశాఖ అధ్యక్షుడు కొట్టాల తిరుపతిరెడ్డి, ప్రధానకార్యదర్శి అత్తినేని శ్రీనివాస్, నాయకులు బి.శ్రీహరి, జి.ప్రసాద్, సిహెచ్.నర్సింగం, ఎస్.సునిత, ఎన్.జానకి, పి.స్వర్ణలత, వి.మాధవి పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సాహస యాత్ర

కోరుట్ల, ప్రభాతవార్త :



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, కోరుట్ల నగరంలోని వివేకానంద శాఖ, గురూజీ శాఖ, భగత్ సింగ్ శాఖల సాహస యాత్ర (సైకిల్ యాత్ర) ఆదివారం నిర్వహించారు. భగత్ సింగ్ శాఖ స్థలం నుండి ప్రారంభమైన ఈ యాత్ర కల్లూరు లోని అక్షర స్కూల్ మైదానం వరకు ఆద్యంతం దేశభక్తి గీతాలాపనలతో, నినాదాలతో అందరిని అలరించింది. స్వయం సేవకులు అందరూ తమ సైకిళ్లను కాషాయ ధ్వజాలతో అలంకరించుకొని ఈ యాత్రలో పాల్గొన్నారు. ఈ సాహస యాత్రలో జిల్లా సహవ్యవస్థ ప్రముఖ్ గట్ల శివకుమార్, నగర కార్యవాహ గట్ల ప్రవీణ్, బౌద్ధిక్ ప్రముఖ్ నారవేని వేణు, వ్యవస్థ ప్రముఖ్ గంగుల రాజ్ కుమార్, బస్తీ ప్రముఖ్ లు మహేష్, కృష్ణమోహన్, నిఖిల్, ధనుష్, చరణ్, రోహన్, ఉదయ్ ఇతర స్వయం సేవకులు పాల్గొన్నారు.

## గుమ్లాపూర్‌లో ఘనంగా పోచమ్మ బోనాలు



చొప్పదండి ప్రభాతవార్త:

మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో గౌడ కులస్థుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ పట్నాల ఉత్సవాల్లో భాగంగా పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనం ఎత్తుకొని డప్పు చప్పుల , డీజే పాటల మధ్య శివసత్తుల పూనకాలితో గ్రామవీధుల గుండా తరలి వెళ్తుండగా పెద్దలు ,పిల్లలు నృత్యం చేస్తూ సందడి చేశారు. పోచమ్మ తల్లి గుడికి చేరుకొని బోనాన్ని నైవేద్యంగా సమర్పించి మొక్కలు చెల్లించారు. పోచమ్మ ఆశీస్సులు గౌడ కులస్తులపై, గ్రామ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని వేడుకున్నామన్నారు. సిద్ధోగ మహోత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు పొందాలని కోరారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పెరమండ్ల రాజా గౌడ్, ఉపాధ్యక్షులు బోడిగే రాజేశం గౌడ్, కార్యదర్శి పెరుమాండ్ల కనకయ్య గౌడ్, బీసావేణి రాజశేఖర్ గౌడ్, బొడిగ మల్లేశం గౌడ్, బీసావేణి పర్శరాములు గౌడ్, మహేష్ గౌడ్ , యూత్ ప్రెసిడెంట్ పెరుమాండ్ల పర్శరాములు గౌడ్ ,బుర్ర మనోజ్ గౌడ్ ,కైరి అజయ్ గౌడ్ ,బుర్ర దినేష్ గౌడ్ పాల్గొన్నారు.

## అభివృద్ధి చూసే పార్టీలో చేరికలు



గంగాధర,ప్రభాత వార్త :

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలం వెంకంపల్లి గ్రామ ఉపసర్పంచ్, టిఆర్పి పార్టీ నాయకుడు పిట్టల కమలాకర్ ఆదివారం నాడు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు మధురానగర్ లోని ప్రజా కార్యాలయంలో కమలాకర్ కు ఎమ్మెల్యే సత్యం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు పార్టీ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రచారం చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, సర్పంచ్ గుండవేణి లావణ్య తిరుపతి, నాయకులు దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, అంబటి రమేష్ , కడారి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ

భీమారం, ప్రభాతవార్త :



మండలంలోని మన్నెగూడెం గ్రామంలో సామాజిక చైతన్యానికి ప్రతీకలైన మహనీయుల జ్ఞాపకార్థం భారతరత్న బి ఆర్. అంబేద్కర్, ప్రముఖ దళిత నాయకుడు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఘనంగా ఆవిష్కరించారు మాదిగ తత్త్వవేత్త, పరిశోధకులు డా. తాళ్లపల్లి మనోహర్, గాంధీ ఆసుపత్రి న్యూరో సర్జన్ డా. నందిగామ ప్రతాప్ విగ్రహాలను ఆవిష్కరించారు. డా. బాబాసాహెబ్ అంబేద్కర్, జగ్జీవన్ రామ్ భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించి సామాజిక సమానత్వం, న్యాయం, విద్యకు దారి చూపిన మహనీయుడని తెలిపారు. అదే విధంగా జగ్జీవన్ రామ్ దేశ రాజకీయాల్లో కీలక నాయకుడిగా, పేద, పీడిత వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన నాయకుడిగా నిలిచారని గుర్తు చేశారు. అనంతరం వక్తలు డా. చౌటి ప్రభాకర్, డా. రాజు, డా. గంగరాజు, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, తేలు రాజేందర్ అంబేద్కర్, జగ్జీవన్ రామ్ జీవిత విశేషాలను వివరించారు. సమాజంలో సమానత్వం, విద్య, హక్కుల కోసం చేసిన కృషి నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఈ మహనీయుల ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా. సురేష్, ఏనుగంటి, మురళి ఏనుగంటి, సంఘం అధ్యక్షుడు అంబాటి ఈశ్వర్, ఏనుగంటి జలంధర్, పలువురు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికులకు సన్మానం

మేడిపల్లి, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండలం లోని కాచారం గ్రామంలో ఆదివారం పారిశుద్ధ సిబ్బందికి ఘనంగా గ్రామపంచాయతీ పాలకవర్గం శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం గ్రామంలో తడి చెత్త పొడి చెత్త డ్రైనేజీని శుభ్రపరుస్తూ గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చి దిద్దుతున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హైమావతి సురేష్ ఉపసర్పంచ్ దేశెట్టి రాజేందర్ , కాంగ్రెస్ నాయకులు పానుగంటి రాజేష్ , వార్డ్ మెంబర్లు రవి , గ్రామ సెక్రెటరీ వాజిద్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య ప్రజల అభివృద్ధికి కృషి

కోరుట్ల, ప్రభాతవార్త :



ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు, కుల సంఘాల పెద్దలు సామాన్య ప్రజల అభివృద్ధి కోసం, సంక్షేమం కోసమే పనిచేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. కోరుట్ల పట్టణ ఆర్యవైశ్య సంఘ నూతన అధ్యక్షులు పడిగెల శ్రీనివాస్ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం వాసవి కళ్యాణ భవనంలో ఆదివారం జరిగింది. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, మున్సిపల్ కౌన్సిలర్ ఎలగూరి శ్వేత కిరణ్ అతిథులుగా హాజరై ప్రసంగించారు. నూతన అధ్యక్షులు పడిగెల శ్రీనివాస్‌ఖితో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ పీఆర్వో బట్టు హరికృష్ణ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేద ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం అమ్మవారి ఆలయ అభివృద్ధి కోసం ప్రణాళిక ఐతంగా కృషి చేయాలని హితవు పలికారు. తాజా మాజీ అధ్యక్షులు మోటూరి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వేములవాడ వైశ్య సత్రం అధ్యక్షులు బుస శ్రీనివాస్. ఆవోపా జిల్లా అధ్యక్షులు రాజేశుని శ్రీనివాస్, వైశ్య సంఘ ప్రముఖులు పుల్లూరి సత్యనారాయణ, నీలి కాశీనాథ్, కోటగిరి ప్రసాద్, నీలి మధు, కొత్త సుధీర్, అల్లాడి ప్రవీణ్, చిదురాల అశోక్, చిదురాల నారాయణ, పుల్లూరి గోపాల కృష్ణమూర్తి, పల్లెర్ల రమేష్, మంచాల రాజలింగం, చౌడారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ కె.హరికుంరం భీం**

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 15, ప్రభాత వార్త:



జనాభా లెక్కల ప్రక్రియలో భాగంగా ఇండ్ల గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో చార్జ్ అధికారులు, అదనపు చార్జి అధికారులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులకు నిర్వహిస్తున్న 3 రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే జన గణన, ఇండ్ల గణన కార్యక్రమంలో భాగంగా 2026 సంవత్సరంలో మొదటి విడతలో ఇండ్ల గణన కార్యక్రమాన్ని పూర్తి డిజిటలైజేషన్ పద్ధతిలో స్మార్ట్ ఫోన్ ద్వారా చేపట్టడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి సమాచారాన్ని సేకరించి వివరాలు నమోదుచేసి ఇండ్ల జాబితా రూపొందిస్తారని తెలిపారు. ఈ ప్రక్రియలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు, చార్జింగ్ అధికారులు నిర్వహిస్తారని, చార్జ్ అధికారులుగా తహసిల్దార్లు, అదనపు చార్జ్ అధికారులుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు వ్యవహరిస్తారని తెలిపారు. సెన్సెస్ ఇండెక్స్ పుస్తకాన్ని పూర్తిగా చదివి అవగాహన పెంపొందించుకోవాలని, మాస్టర్ ట్రైనర్లు వివరించే ప్రతి అంశంపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఇండ్ల గణన కార్యక్రమాన్ని నిర్వహించి కార్యచరణ ప్రకారం జాబితా రూపొందించాలని తెలిపారు. 15, 16, 17 రోజులలో నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి అంశాన్ని నేర్చుకుంటూ ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గణాంక అధికారి గురువయ్య, జిల్లా సెన్సెస్ అధికారులు వినయ్, గంగయ్య, తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మాస్టర్ ట్రైనర్ ఊసన్న, సంబంధిత అధికారులు



తదితరులు పాల్గొన్నారు.డొమెస్టిక్ సిలిండర్లను వ్యాపారానికి వినియోగిస్తే కఠిన చర్యలు:గృహ అవసరాలకు కేటాయించిన డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వ్యాపార, వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వసంత లక్ష్మి, కాగజ్ నగర్ డిఎస్పి వహీదుద్దీన్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డొమెస్టిక్ సిలిండర్లను వ్యాపార అవసరాలకు వినియోగితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయమై జిల్లా రెవెన్యూ, పౌరసరఫరాలు, మున్సిపల్ శాఖల అధికారులు జిల్లా వ్యాప్తంగా విస్తృతస్థాయి తనిఖీలు చేపట్టాలని, ప్రస్తుతం జిల్లాలో ఎల్ పి జి, పెట్రోల్ కొరత లేదని తెలిపారు. ఎల్ పి జి గోదాముల, పెట్రోలు బక్కుల వద్ద స్టాకు వివరాలను పట్టికలో ప్రదర్శించాలని, కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోజుకు 2 వేల చొప్పున బుకింగ్ చేసుకున్న వారికి సిలిండర్లు అందించడం జరుగుతుందని, ప్రతిరోజు ఎల్ పి జి సిలిండర్ల నిల్వలు, పంపిణీ వివరాలతో నివేదిక అందించాలని తెలిపారు. విద్యాసంస్థలు, వసతి గృహాలు, గురుకులాల అవసరాలకు సరిపడా సిలిండర్లు అందించాలని, హోటల్లు, రెస్టారెంట్లు, వీధి వ్యాపారులు ఎట్టి పరిస్థితులలో డొమెస్టిక్ సిలిండర్ లను వ్యాపారానికి వినియోగించరాదని తెలిపారు. పెట్రోల్ బంకులలో పెట్రోల్ ను ప్లాస్టిక్ క్యానులలో పోయరాదని తెలిపారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో 45 రోజులు, పట్టణ ప్రాంతాలలో 25 రోజుల సిలిండర్ల బుకింగ్ గడువు ఉందని, పత్రికలు, మీడియా/సోషల్ మీడియాలో వచ్చే ప్రతికూల కథనాలపై వెంటనే స్పందించి అదే రోజు జిల్లా పౌర సంబంధాల అధికారికి రిజాయిండర్లను సమర్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రవాణా, అగ్నిమాపక, సంక్షేమ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎల్ పి జి డీలర్లు, పెట్రోల్ బంకుల యజమా నులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జీరో హానియే లక్ష్యం
## - సూపర్‌వైజర్లకు భద్రతా అవగాహన

గోదావరిఖని, ప్రభాతవార్త:

గనుల్లో ప్రమాదాలు నివారించి జీరో హాని లక్ష్యాన్ని సాధించాలంటే ప్రతి స్థాయిలో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలు కావాలని అధికారులు సూచించారు. ఆర్.జి-1 ఏరియా ఆధ్వర్యంలో స్థానిక ఇల్లందు క్లబ్‌లో భూగర్భ గనులు, ఉపరితల గనులు మరియు వివిధ విభాగాలకు చెందిన సూపర్‌వైజర్లకు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఏరియా జీఎం డి. లలిత్‌కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా జీఎం రెస్క్యూ కే. శ్రీనివాస్‌రెడ్డి, ఏరియా సిఎంఓ, ఏఐటియుసి అధ్యక్షుడు బి. మల్లేశం, ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లా గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గనుల్లో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.ఓపెన్‌కాస్ట్ గనుల హాల్ రోడ్లలో వాహనాల రాకపోకలు, బ్లాస్టింగ్ కార్యకలాపాల్లో జాగ్రత్తలు, డంపర్లు, గ్రేడర్లు, వోల్వోలు వంటి భారీ యంత్రాల కదలికల సమయంలో పాటించాల్సిన భద్రతా నియమాలు వివరించారు. విద్యుత్ మంటలు నివారించడం, భూగర్భ గనుల్లో పైకప్పు, సైడ్ ఫాల్స్ ప్రమాదాలు నివారించే చర్యలు, గనుల్లో వ్యక్తులు లేదా వస్తువులు పడిపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం కె. చంద్రశేఖర్, ఏరియా ఇంజనీర్ రామ్మోహన్, ఏజెంట్లు, మేనేజర్లు, డిప్యూటీ మేనేజర్లు, ఎన్విరాన్‌మెంట్ అధికారులు, మైనింగ్, ఎలక్ట్రికల్, మెకానికల్, సివిల్ విభాగాల సూపర్‌వైజర్లు, గ్రూప్ ఇంజనీర్లు, పిట్ ఇంజనీర్లు, గని భద్రతా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్యశిబిరన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో



ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్ష మెగా వైద్య శిబిరన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ముందుగా ఓదెల మండలం పోత్కపల్లి గ్రామానికి చెందిన రుద్రారపు వర్షిత కుమార్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ రమణారావు పాల్గొని వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం ఎంతో మంచి పని అని అన్నారు కంటి చూపు సరిగ్గా లేనివారు ఉచిత కంటి పరీక్ష చేయించుకొని ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి,గ్రామ సర్పంచ్ అంబాల సారమ్మ కొమురయ్య, మాజీ సర్పంచ్ డాక్టర్ డి రాజన్న ఉపసర్పంచ్ రెడ్డి రజినీకాంత్, సంబంధిత డాక్టర్స్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## హిందుత్వాన్ని ఎవరు వ్యతిరేకించినా సహించేది లేదు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

సెక్యూలరిజం ముసుగులో హిందూ ధర్మాన్ని హిందూ దేవి దేవతలను విమర్శించడం కాంగ్రెస్ నాయకులకు ఫ్యాషన్ అయిందని హిందుత్వాన్ని ఎవరు విమర్శించిన నాలుక చీరేస్తామని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ హెచ్చరించారు. పీసీసీ ఎస్సి సెల్ అధ్యక్షుడిగా మానకొండూర్ ఎమ్మెల్యే వేదమంత్రోచ్చరనాల మధ్య ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా బ్రాహ్మణులు చదివిన వేద మంత్రాలు లంజకొడుక, లమిడికొడుక అన్నట్లు ఉన్నాయని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ చేసిన వ్యాఖ్యలు కోట్లాది హిందువుల మనోభావాలు దెబ్బతీశాయని పక్కనే ఉన్న కాంగ్రెస్ నాయకులు కూడా సామెల్ వ్యాఖ్యలను ఖండించకపోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.

## కాన్షీరామ్ జయంతి సభకు
## తరలిన బీఎస్పీ నేతలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



కాన్షీరామ్ గారి 92వ జయంతి వేడుకల సందర్భంగా స్టేషన్ ఘన్‌పూర్‌లో నిర్వహించే సభకు మంథని, పెద్దపల్లి నియోజకవర్గాల నుంచి బీఎస్పీ నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు నార్ల గోపాల్ యాదవ్, మంథని నియోజకవర్గ ఇంచార్జి జనగామ రవికుమార్ మాట్లాడుతూ, కాన్షీరామ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సభలో పాల్గొనేందుకు పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులు బొంకూరి దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి సాతూరి అనిల్, పట్టణ అధ్యక్షురాలు రామిళ్ళ శారదతో పాటు ఇరుగురాల సదానందం, కొమ్ము రాజేష్, నాస్తిక్ రామ్, ఏట సంపత్, బొంకూరి అజయ్, ఇరుగురాల సతీష్, బండి శంకర్, కల్వల భూమయ్య, బొంకూరి రమేష్, మల్లారపు రవీందర్, పోగుల ఆనంద్, బోయిని రంజిత్, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు తదితరులు వెళ్లారు.

## గ్రామపంచాయతీ
## సిబ్బందికి ఘన సన్మానం

ఓదెల,ప్రభాతవార్త:



ప్రజాపాలన ప్రగతిచక్రం 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఓదెల గ్రామ సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ ఆదివారం గ్రామ పంచాయతీ సిబ్బందికి 6 నెలలకు సరిపడా సబ్బులు, కొబ్బరి నూనె, బెల్లం, శానిటేషన్ లిక్విడ్ ఇచ్చి వారిని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది పారిశుధ్య కార్మికులు వారు చేస్తున్న సేవలు మరువలేనివి అని త్వరలో వీరికి ఇన్సూరెన్స్ కూడా చెప్పిస్తామని సిబ్బంది ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని సిబ్బందిని మాలో ఒకరిగా కుటుంబసభ్యులుగా చూసుకుంటూ వారికి అండగా ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కనికిరెడ్డి సతీష్, పంచాయతీ కార్యదర్శి పనాస సతీష్ గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్టీపర్పస్ వర్కర్లకు
## నిత్యవసర సరుకుల పంపిణీ

సుల్తానాబాద్, ప్రభాతవార్త :

ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామంలో మల్టీపర్పస్ వర్కర్లకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఇన్‌చార్జ్ జిల్లా పంచాయతీ అధికారి దేవకీ దేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ సర్పంచ్ వీరగోని రమేష్, ఉప సర్పంచ్ బోగిరి నవీన్ ఆధ్వర్యంలో వర్కర్లకు సరుకులు అందజేసి శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, సభ్యురాళ్లు, గ్రామ నాయకులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి కొండ శ్రీధర్, కరోబార్ వెంకటేష్, గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పట్టణ పద్మశాలి సంఘం అడ్‌హాక్ కమిటీ చైర్మన్‌గా గంగుల సంతోష్ నియామకం

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :



పట్టణంలోని స్థానిక మార్కండేయ భవనంలో ఆదివారం నిర్వహించిన పట్టణ పద్మశాలి సంఘం అత్యవసర సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గత కమిటీ యొక్క మూడేళ్ల పదవీ కాలం ముగియడంతో, ఆ కమిటీని రద్దు చేస్తూ సమావేశం నిర్వహించి ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సంఘం కార్యకలాపాలను, దేవాలయ నిర్మాణ పనులను పర్యవేక్షించేందుకు మరియు రాబోయే ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు నూతన అడ్‌హాక్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ అడ్‌హాక్ కమిటీకి చైర్మన్‌గా గంగుల సంతోష్ ను సభ్యులందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది. వీటితోపాటు సలహాదారులుగా సాంబారి ప్రభాకర్, గుంటుక విష్ణు, మరియు కేసుల సురేందర్ నియమితులయ్యారు.



అడ్‌హాక్ కమిటీ సభ్యులుగా జిల్లా వెంకటేశ్వర్లు, ధర్మపురి వేణుగోపాల్, గుంటుక సదాశివ్, చిలువేరి హన్మండ్లు, సంకు ఆనంద్, భీమనాథి సత్యం, మామిడాల శంకర్, సాంబారి శ్రీనివాస్, జోగ జగదీశ్వర్, పోతు సత్యనారాయణ, ఆడెపు రమణ, బోగ రాజగంగారాం, మ్యాన సతీష్, బండి రవి, పోతు సత్యనారాయణ, అందె గంగాధర్, అన్నారపు వంశీ, మరియు గాజెంగి రాజన్న (మెడికల్) ఎన్నికయ్యారు. ఈనెల 19వ తేదీన జరగనున్న ఉగాది వేడుకలను నూతన అడ్‌హాక్ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. సంఘం మరియు మార్కండేయ మందిర పర్యవేక్షణ బాధ్యతలను ఇకపై ఈ కమిటీయే చూసుకుంటుందని నాయకులు వెల్లడించారు. అనంతరం ఇటీవల జరిగిన మునిసిపల్ ఎన్నికలలో 7వ వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికైన ధర్మపురి స్వరూప వేణుగోపాల్ అడ్‌హాక్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, వివిధ వార్డుల అధ్యక్షులు మరియు సుమారు 150 మంది సంఘ సభ్యులు పాల్గొని తమ మద్దతు తెలుపుతూ సంతకాలు చేశారు.సంఘం మరియు మార్కండేయ మందిరం నిర్మాణ బాధ్యత లను ఇకపై ఈ అడ్ హాక్ కమిటీ యే పర్యవేక్షిస్తుందని పద్మశాలి 26 వార్డ్ ల నాయకులు తెలిపారు.

# మెట్‌పల్లి వార్త



## మాల సంఘం అధ్యక్షుడిగా సుమన్

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని ఆత్మకూర్ మాల సంఘం అధ్యక్షుడిగా పసుల సుమన్ ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా మాల సంఘం సభ్యులు ఆత్మకూర్ మాల సంఘ భవనంలో సమావేశమై అధ్యక్ష, కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా.. కార్యదర్శిగా పురె గంగ నర్సయ్య, కోశాధికారిగా పురె మొకద్దం లను ఎన్నుకున్నట్లు సంఘం పెద్ద మనుషులు పేర్కొన్నారు. ఈసందర్భంగా మాల సంఘం నూతన అధ్యక్షులు పసుల సుమన్ మాట్లాడుతూ..సంఘం అభివృద్ధికి సంఘ సభ్యులు అందరి సహకారంతో తన వంతుగా కృషి చేస్తానని,సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవాలాందిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో మాల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పరాభవ నామ సంవత్సరంలో ప్రజలు సంతోషంగా ఉండాలి

కవి సమ్మేళనంలో మున్సిపల్ చైర్మన్ లింబాద్రి



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** పరాభవ నామ సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పేర్కొన్నారు. ఆదివారం జాతీయ సాహిత్య పరిషత్ మెట్పల్లి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కవి సమ్మేళనానికి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజల జీవితాల్లో ఈ ఉగాది, పరాభవ నామ సంవత్సరంలో సుఖ సంతోషాలు విరజిల్లాలని ఆకాంక్షించారు. ఈ కవి సమ్మేళనంలో సుమారు 50 మంది కవులు తమ కవితలను వినిపించారు. కుమారి రవళి తన శాస్త్రీయ నృత్య ప్రదర్శన ద్వారా అందరినీ అలరించారు. ఈ కవి సమ్మేళనంలో జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు నంబి రాజేంద్ర శర్మ, ఉపాధ్యక్షులు మర్రి భాస్కర్, బెజ్జారపు మురళి, ప్రముఖ కవి గుర్రాల మాధవ్, కౌన్సిలర్లు మాసుల ప్రవీణ్ బోడ్ల నాగేష్, మాడిశెట్టి భూలక్ష్మి కటకం కవిత, గుంటుక అశోక్, పెండెం శివానందం, సొప్పరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కట్టంగూర్‌లో ఇఫ్తార్ విందు

కట్టంగూర్ , మార్చి 15 ప్రభాతవార్త,



రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు కట్టంగూర్ మండల కేంద్రంలోని మసీదులో ఆదివారం ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగోజు విష్ణు, నాగోజు శివ బ్రదర్స్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చి ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మసీద్ ఇమామ్ నిస్సార్ అహ్మద్, సలీం, జావేద్, అజం ఖాన్, మీరా, అక్బర్, ఎండి. సలీం, ఇర్ఫాన్ సోను, రజాక్ హుస్సేన్ మహబూబ్, యాసిన్ అలీ, ఉస్మాన్, జాఫం పాల్గొన్నారు.

## బహుజన రాజ్యాధికార సంకల్ప సభకు భారీ ఎత్తున బయలుదేరి వెళ్లిన బీఎస్పీ నాయకులు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షిరాం 92వ జయంతి సందర్భంగా ఆదివారం అదిలాబాద్ జోన్ సిరిసిల్లలో నిర్వహించనున్న బహుజన రాజ్యాధికార సంకల్ప సభకు జమ్మికుంట ప్రాంతం నుండి బీఎస్పీ నాయకులు భారీగా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు మారపల్లి మొగిలయ్య,డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు)మాట్లాడుతూ, మాన్యవర్ కాన్షిరాం తన ఉన్నత సైంటిస్ట్ ఉద్యోగానికి రాజీనామా చేసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకుని 1984 ఏప్రిల్ 14న బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పీ).ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు అగ్రవర్ణ పేదలకు



రాజ్యాధికారం సాధించాలనే లక్ష్యంతో బహుజన సమాజ్ పార్టీని స్థాపించారని అన్నారు. ఆయన దూరదృష్టితో ఉత్తరప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్న మాయావతిని రాజకీయాల్లోకి తీసుకువచ్చి, ఆమెను నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా చేయించిన ఘనత కాన్షిరాంకే దక్కుతుందని తెలిపారు.బహుజనుల ఐక్యతతోనే సమాజంలో సమానత్వం సాధ్యమని, రాజ్యాంగ పరిరక్షణతో పాటు సామాజిక న్యాయం కోసం బహుజన సమాజం ఒక్కటై ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు.కాన్షిరాం జయంతి సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల బీఎస్పీ నాయకులు పెద్ద సంఖ్యలో బహుజన రాజ్యాధికార సంకల్ప సభకు తరలి వచ్చినట్లు తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అగ్రవర్ణ పేదలందరూ బీఎస్పీలో చేరి బహుజన రాజ్యాధికార ఉద్యమంలో భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు), వీణవంక మండలం దేశాయిపల్లి మాజీ సర్పంచ్ కొయ్యడ లావణ్య లక్ష్మణ్,మామిండ్ల మల్లయ్య, దాసారపు ప్రవీణ్ ,బీఎస్పీ సోషల్ మీడియా ఇంచార్జ్ మంద జగన్,తిరుపతి, వెంకటేష్,అన్వేష్,మనోజ్, ప్రవీణ్, శ్రీనాథ్, రాజేష్, నవీన్. పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

**ఏడిఈ రవి.**



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మెటుపల్లి డివిజన్ విద్యుత్ శాఖ ఏడిఈ పిప్పోజి రవి అన్నారు.మండలంలోని జగ్గాసాగర్ ఒడ్డెర కాలనీలో నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను సర్పంచ్ పుల్ల సాయగౌడ్ తో కలిసి ఏడిఈ రవి ఆదివారం ప్రారంభించారు.నూతన ట్రాన్స్ పార్మర్ వల్ల కాలనీలో లో ఓల్టేజ్ సమస్య తీరిపోతుందని సర్పంచ్ తెలిపారు.లో ఓల్టేజి సమస్య పై విద్యుత్ అధికారులకు విన్నవించగానే.. వెంటనే స్పందించి సమస్య పరిష్కరించినందుకు విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు తెలియచేసారు. ఈకార్యక్రమంలో ఏఈ రమేష్,గ్రామస్తులు లాక్మ కవిత,చంద్ర శేకర్,లక్ష్మణ్, రాజు,అశోక్,బక్కన్న,తదితరులు పాల్గొన్నారు.

## సానిటేషన్ సిబ్బందికి సేఫ్టీ కిట్ అందజేత

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం సానిటేషన్ సిబ్బందికి సేఫ్టీ కిట్స్, సేఫ్టీ ఎక్విప్మెంట్స్, పిపిఈ కిట్స్ మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ లింబాద్రి మాట్లాడుతూ శానిటేషన్ సిబ్బందికి రక్షణ, సంక్షేమం కోసం పాటుపడతానని పేర్కొన్నారు. పారిశుద్ధ కార్మికులకు సేఫ్టికిట్స్ ఎలా వాడాలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఒంకారి నవీన్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, సానిటేషన్ జవాన్లు ముజీబ్, నరేష్, నిజాం, పారిశుద్ధ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆదివారం గంభీరావుపేట మేజర్ గ్రామ పంచాయతీ ఆవరణలో మల్టీ పర్పస్ వర్కర్స్ లకు వైద్య శిబిరం నిర్వహించారు. పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు రెడ్డమల్ల రాజనర్సు, ఇంచార్జ్ కార్యదర్శి భరత్, సత్యనారాయణ, ఏఎన్ఎంలు ప్రమీల, విజయ, ఆశా కార్యకర్తలు రాణి, జ్యోతి, స్వరూప, ఎంపీడబ్ల్యూ యూనియన్ అధ్యక్షులు బిక్షపతి లతోపాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం.

.తంగళ్లపల్లి,ప్రభాతవార్త..



తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రవీణ్ టోనీ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్ ల హాజరై ఆదివారం ప్రారంభించారు.ఈ మేరకు ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలుపుతూ కెకె మహేందర్ రెడ్డి పంపించిన చిరు కానుకను మండల కాంగ్రెస్ నేతలు అందజేశారు.ఈ సందర్భంగా ప్రజా పాలన ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ నేతలకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్,మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నేరెళ్ళ నరసింగం గౌడ్,మునిగేల రాజు,సారంపల్లి గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ల లావణ్య నర్సయ్య,ఉప సర్పంచ్ సిరిసిల్ల వంశీ,వార్డ్ మెంబర్ బుర్ర వినోద,గ్రామ పంచాయతీ కార్యదర్శి హరిత,ఏఎంసీ డైరెక్టర్ పొన్నాల పరశురాం,కొత్త రవి,కాంగ్రెస్ పార్టీ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ గౌడ్,గడ్డం మధుకర్,కుమారస్వామి,కిషన్,వినోద్,వినేష్ నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ సిద్ధోగ మహోత్సవానికి ప్రభుత్వ విప్ ఆది కి ఆహ్వానం.

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండలం మండెపల్లి గ్రామంలో ఈ నెల17,18 తేదీల్లో జరిగే రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి లకు గౌడ సంఘం నాయకులు ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా రేణుక ఎల్లమ్మ గడత సిద్ధోగ జాతర మహోత్సవానికి నేతలకు ఆహ్వానం పలికారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాధగోని సాగర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్ కుమార్,గడ్డం మధుకర్ చోటు,బండి భాస్కర్ గౌడ్,మెరుపుల వెంకట్ నర్సు గౌడ్,పెద్ది మల్లయ్య గౌడ్,పెద్ది బాలచంద్రం గౌడ్,గుర్రం రంజిత్ గౌడ్,పెద్ది రమేష్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



## ఆపన్న హస్తం కోసం ఎదురు చూపు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ఇల్లంతకుంట మండలంలోని సిరికొండ గ్రామానికి చెందిన బాధితులు వరుకోలు దేవయ్య అతని భార్య నాగలక్ష్మి వైద్య ఖర్చుల కోసం ఎదురు చూస్తున్నారు. గత కొద్ది రోజుల క్రితం ఇద్దరు తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి గ్రామానికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా అదుపు తప్పి ద్విచక్ర వాహనంపై నుంచి క్రింద పడటముతో తీవ్ర గాయాల పాలయ్యారు.ప్రాణాపాయ స్థితిలోఉన్న ఇద్దరినీ స్థానికులు,కుటుంబ సభ్యుల సహకారంతో చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.గత 4 రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దేవయ్య ప్రాణాపాయ స్థితిలో కోమలోకి వెళ్ళగా,భార్య తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.నిరుపేద కుటుంబానికి చెందిన వారిని చికిత్స నిమిత్తం దాతలు సాయం చేయాలనీ కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## కాన్సిరాం జయంతి వేడుకలు

ముస్తాబాద్ ప్రభాత వార్త:



గూడెం గ్రామములో ఎస్సీ కమ్యూనిటీ సంఘ సభ్యుడు గద్దల కిషన్ ఆధ్వర్యములో కన్షీరామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా గద్దల కిషన్ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ స్థాపకుడు కన్షిరామ్ దళిత సామాజిక వర్గానికి పునాది వేసిన నాయకుడు,దళిత సామాజిక వర్గానికి పునాది వేసిన నాయకుల జయంతి,వర్ధంతి వేడుకలను ప్రతి ఏటా ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ తాటిపెల్లిశంకర్,దగ్గు నవీన్,కొమ్ము బాలయ్య,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సడిమెల బాలయ్య,శ్రీనివాస్ రావు,శరత్,అరుణ్,రమేష్,రామచంద్రం,పొన్నాల బాబు,నర్సయ్య,మహేందర్, ఆగయ్య,రవి,రాకేష్,ప్రవీణ్,పర్శరములు,రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి.

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ రైతులకు వెంటనే క్షమాపణ చెప్పి పర్యటన చేయాలనీ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ డిమాండ్ చేశారు.మండల కేంద్రములో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశములో ఆయన మాట్లాడుతూ గత నెల రోజులుగా సాగు నీటి కోసం నిరసన చేస్తున్న రైతులను పరామర్శించే తీరిక లేని ఎమ్మెల్యే రైతుల ముందు నుండే ప్రారంభోత్సవాలకు వెళ్లడం సిగ్గు చేటు అన్నారు.కాలువ పనులు ఆరంభించక పోతే త్వరలోనే క్యాంపు కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోజడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు,సర్పంచ్ రడం లక్ష్మి ప్రవీణ్,మాజీ సర్పంచులు వెంకట్ రెడ్డి,గొడిశెల జితేందర్, ఉడుతల వెంకన్న,కేతిరెడ్డి వెంకటనర్సింహారెడ్డి, బొల్లంవెంకన్న,మాజీ ఎంపీటీసీ సావనపల్లి అనిల్,మాజీ ఉపసర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు సాదుల్,మాజీ డైరెక్టర్ రాగటి రమేష్,ఉపసర్పంచ్ వంశీ,నాయకులు రఘు,బొప్ప శ్రీనివాస్,రాచకొండ శ్రీనివాస్,గొట్టిపర్తి అంజయ్య,ఆకుల శ్రీను,వొళ్లాల రవి,పందగ భాస్కర్,కేశవేణి శ్రీనివాస్,వసుల బాలరాజు,ఒరుపుల రాములు యాదవ్,నవీన్ ,శ్రీనివాస్,అశోక్, తదితరులు పాల్గొన్నారు.




## మహిళా సంఘ భవనానికి భూమి పూజ

ముస్తాబాద్ ప్రభాత వార్త:



మండల కేంద్రములో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యములో నూతన మహిళా సంఘ భవనానికి భూమిపూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమములో మండల కాంగ్రెస్ పార్టీపట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు,మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్,మట్ట రమణరెడ్డి,కుక్కల దేవేందర్,ఉచ్చిడి బాల్ రెడ్డి,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ కార్పెంటర్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడిగా రవీందర్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



: సిరిసిల్ల పట్టణ విశ్వకర్మ కార్పెంటర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడిగా రవీందర్ ను ఎన్నుకున్నారు. ఆదివారం అధ్యక్ష కార్యవర్గ ప్రమాణస్వీకారం మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ సభ్యుల సమస్యలు పరిష్కారానికి అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు అండగా ఉండాలని తెలిపారు. అధ్యక్షుడిగా రవీందర్, ప్రధాన కార్యదర్శి శ్రీధరాచారి, కోశాధికారి శ్యాంసుందర్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు , డిసిసి అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేదింటి కళ సహకారం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేదింటికల సహకారం అవుతున్నాయని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ అన్నారు. ఆదివారం గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం ఒకవైపు అమలు చేస్తూ మరోవైపు అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. పూర్తికాని ఇండ్లను త్వరితగతిన పూర్తిచేసుకుని ప్రారంభోత్సవాలు జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు హమీద్, జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, రాష్ట్ర బీసీ సంఘం నాయకులు వర్ణ హనుమాన్లు, బొప్పాపూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సాబేర బేగం గౌస్, ఎల్లారెడ్డిపేట బ్లాక్ కమిటీ అధ్యక్షులు దొమ్మాట నరసయ్య,, సిరిసిల్ల బ్లాక్ కమిటీ అధ్యక్షులు సూర దేవరాజు, నాయకులు రామచంద్ర రెడ్డి, పరుశురాములు, బాల్ రెడ్డి ఎల్లారెడ్డిపేట మండలం అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, యూత్ కాంగ్రెస్ సిరిసిల్ల టౌన్ అధ్యక్షులు పోగుల దేవరాజు రెడ్డి, యూత్ కాంగ్రెస్ సిరిసిల్ల పట్టణ మాజీ అధ్యక్షులు చిందం శ్రీనివాస్, బీసీ సెల్ పట్టణ ప్రధాన కార్యదర్శి సలంద్రి వేణుగోపాల్, పంతం సురేష్, ఎర్ర కిషన్ గౌడ్, మల్లయ్య లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



# డప్పుల దరువులో పోచమ్మ బోనాలు

- బోనమెత్తిన పూడూర్
- గ్రామంలో పోచమ్మ బోనాల సందడి..
- హోరెత్తించిన హిజ్రాల బోనం..
- ఆకట్టుకున్న పోతారాజుల విన్యాసాలు..

కొడిమ్యాల, ప్రభాతవార్త:





జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడూరు గ్రామంలో రెడ్డి కుటుంబాల ఆధ్వర్యంలో ఆదివారం రోజున పోచమ్మ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తి గ్రామ వీధుల గుండా పోచమ్మతల్లి ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకెళ్లి సమర్పించారు. హిజ్రాల బోనాలు, పోతారాజుల విన్యాసాలు భక్తులను ఆకట్టుకున్నాయి. డప్పు చప్పుళ్ల మోతతో గ్రామం అంతా ఉత్సాహభరితంగా మారింది. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు ఎత్తి పోచమ్మతల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. పాడి, పంటలు, కుటుంబాలు సుభిక్షంగా ఉండాలని కోరుతూ మహిళలు, పిల్లలు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల సందర్భంగా బంధువులు, స్నేహితులు గ్రామానికి పెద్ద సంఖ్యలో రావడంతో పూడూరు గ్రామం పండుగ వాతావరణాన్ని తలపించింది. ప్రతి ఇంటిలో బంధువుల సందడి నెలకొంది. ఈ వేడుకల్లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొని పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ ప్రజలను, పూడూరు గ్రామాన్ని అన్ని విధాలుగా కాపాడాలని ఆయన పోచమ్మతల్లిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పూడూర్ రెడ్డి సంఘం అధ్యక్షులు చిలివేరి నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ అబ్బిడి లక్ష్మారెడ్డి, సంఘం నేతలు అబ్బిడి మల్లారెడ్డి, పాతూరి రవీందర్ రెడ్డి, రాజు రెడ్డి, బండ లింగారెడ్డి, మనోహర్ రెడ్డి, భూషణ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, కరీంనగర్ కార్పొరేటర్ బండ రమణారెడ్డి, జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, వికాస్ రెడ్డి, శశిధర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, గౌతమ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శివారెడ్డి, మల్యాల సీఐ నీలం రవి, కొడిమ్యాల ఎస్సై సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## నూతన అధ్యక్షురాలికి శుభాకాంక్షలు తెలిపిన విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నూతన అధ్యక్షురాలిగా నియమితులై, బాధ్యతలు స్వీకరించిన ఎర్రబెల్లి స్వర్ణ ని జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి ఆదివారం గాంధీ భవన్ లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన స్వర్ణ గతంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా, వరంగల్ మేయర్ గా కూడా పని చేశారని విజయలక్ష్మి తెలిపారు. పార్టీలో సీనియరిటి కలిగిన మహిళా నేత స్వర్ణకి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పదవి దక్కడం శుభపరిణామం అన్నారు. గతంలో మాదిరిగానే, భవిష్యత్ లో సైతం స్వర్ణ గారి నాయకత్వం లో రాష్ట్రం లో మహిళా కాంగ్రెస్ అన్నిటిలో ముందుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. నూతన అధ్యక్షురాలి ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో మహిళా కాంగ్రెస్ బలోపేతం దిశగా అడుగులు వేస్తామన్నారు. ఇప్పటివరకు రాష్ట్ర అధ్యక్షురాలిగా పనిచేసిన మొగిలి సునీత రావు గారు చేసిన కృషి, చొరవ, అందించిన ప్రోత్సాహం అభినందనీయని, మరువలేనిదని, ఆమె భవిష్యత్ లో మరింత ఉన్నత స్థానం కు ఎదగాలని ఆకాంక్షించారు. సునీత రావు సేవలను గుర్తించి, పార్టీ సమూచిత స్థానం కల్పిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. నూతన అధ్యక్షురాలు స్వర్ణ నాయకత్వం లో జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ ను రాష్ట్రం లోనే ఆదర్శంగా నిలిపే దిశగా కార్యాచరణ తో ముందుకు సాగుతామని విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి తెలిపారు.

## వైద్యం ఖర్చుల కోసం సాయం అందజేత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కరీంనగర్‌లోని డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ రీజనల్ కోఆర్డినేటర్ సెంటర్‌లో ఆఫీసు అసిస్టెంట్ పని చేస్తున్న రాజు తల్లి అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతుండగా, ఆమెకు మెరుగైన వైద్యం కోసం సాయం అందించాలని సోషల్ మీడియా వేదికగా అభ్యర్థించారు. దీంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రీజినల్ కోఆర్డినేటర్ పరిధిలోని పలువురు విద్యార్థులు తలో కొంత అందించారు. దీంతో సమకూరిన నగదును ఆదివారం నాడు కరీంనగర్ కోఆర్డినేటర్ కార్యాలయంలో కోఆర్డినేటర్ సత్య ప్రకాష్ చేతుల మీదుగా రాజుకు అందించారు. ఈ సందర్భంగా సత్య ప్రకాష్ పూర్వ విద్యార్థులు చాటుకున్న ఔదార్యాన్ని అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీలు కొమురయ్య, సత్యనారాయణ, రాములు తోపాటు కాలేజీ పూర్వ, ప్రస్తుత విద్యార్థులు తాజోద్దీన్, లక్ష్మణ్, శ్రీకాంత్, అభినవ్, అలేఖ్య, మమత, గౌతమి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజు తల్లి త్వరగా కోలుకోవాలని విద్యార్థులు ఆకాంక్షించారు.

# మున్నూరు కాపు మహాసభ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సంబరాలు

## జగిత్యాల వాస్తవ్యురాలు రచనకు సత్కారం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని కాచిగూడలో మున్నూరు కాపు మహాసభ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సంబరాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. కాచిగూడ మున్నూరు కాపు మహాసభ అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్‌అధ్యక్షతన, మహిళా విభాగం అధ్యక్షురాలు చామకూర సుజాత సారథ్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సమాజానికి, కుల బాంధవులకు నిరంతరం సేవలు అందిస్తున్న మహిళలను మహాసభ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా, మున్నూరు కాపు మహాసభ కాచిగూడ కార్యవర్గ సభ్యురాలు , జగిత్యాల వాస్తవ్యురాలు అయిన రచనని ఆమె చేస్తున్న విశేష సేవలకు గుర్తింపుగా పిల్లి శ్రీనివాస్, చామకూర సుజాత దుశ్శాలువాతో కప్పి, మెమెంటోతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజ గమనంలో మహిళల పాత్ర వెలకట్టలేనిదని, సేవా కార్యక్రమాల్లో రచన చూపుతున్న చొరవ అభినందనీయమని కొనియాడారు. అనంతరం చామకూర సుజాత మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహాసభ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# మోతే ఏకలవ్య ఎరుకల సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల రూరల్ మండలం మోతే ఏకలవ్య ఎరుకల సంఘం



ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా దాసరి పోచయ్య (ఎల్ ఐ సి), ప్రధాన కార్యదర్శిగా మొగిలి గంగాధర్ ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహించగా ఓటింగ్ లో శ్రీరామ్ రాజయ్య ను ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శిగా తెనుగు ఎల్లయ్య, కోశాధికారిగా లోకిని చంద్రమోళి, సహాయ కోశాదిరిగా దాసరి మీనయ్య, గౌరవ అధ్యక్షులుగా శ్రీరామ్ భగవంతం, సుంతన్ పోచయ్య, కార్యవర్గ సభ్యులుగా లక్ష్మీకాంతం, వెంకటేశ్, ఎల్లయ్య(పోస్ట్), కిషన్, శ్రీనివాస్, చిన్నారాజం, రాజేశం, ఎల్లయ్య (పోచయ్య) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సభ్యులు నూతన బాధ్యులకు శుభాకాంక్షలు తెలిపి శాలువలతో సన్మానించి సత్కరించారు.

# చల్‌గల్‌లో ఉచిత వైద్య శిబిరం

## 51 మందికి వైద్య పరీక్షలు,ఉచిత మందుల పంపిణీ

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం చల్‌గల్ గ్రామంలో ఆదివారం రోజున సాయి స్వస్థ వెల్‌నెస్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రముఖ జనరల్ మెడిసిన్ నిపుణురాలు డాక్టర్ చింతా శ్రావణి రోగులకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణి మాట్లాడుతూ, అసంక్రామ్య వ్యాధుల నిర్మూలనలో భాగంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. శిబిరంలో మొత్తం 51 మంది రోగులకు బిపి, షుగర్ ,ఇతర సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అందులో 21 మంది పాత రోగులకు ప్రత్యేక పరీక్షలు చేసి, అవసరమైన సూచనలు ఇచ్చారు. పరీక్షలు చేయించుకున్న 51 మందికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రోమన్, సామ ఉమాపతి, ఊటూరి శ్రీకాంత్, ఉతూరి వాసు, ప్రభాకర్ నలమస్, అశోక్ కోటగిరి నాగలింగం, శివ సునీత తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## అల్ఫోర్స్ లో అంతర్రాష్ట్ర కరాటే చాంపియన్షిప్ పోటీలు

*కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:*

కరాటే ఆత్మ రక్షణకు ఉపయోగపడుతుందని, ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిన క్రీడ కరాటే అని హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ ఒడితల ప్రణవ్ అన్నారు. ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి,కరాటే ఇన్ స్ట్రక్టర్ వసంత్ కుమార్ లతో కలిసి ఆదివారం కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో అంతరాష్ట్ర కరాటే ఛాంపియన్షిప్ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలన్నారు. క్రీడల ప్రాముఖ్యతను ప్రతి విద్యార్థికి తెలియజేయాలని తెలిపారు.వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడమే కాకుండా పోటీలలో విజయం సాధించడమే లక్ష్యంగా శిక్షణ పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు.జపాన్,చైనా తదితర దేశాల్లో కరాటే క్రీడకు ప్రత్యేకత ఉందని,ఈ క్రీడ ద్వారా తెలివితేటలు ఉపాది పెంపొందించుకోవడమే కాకుండా అవకాశాలు సైతం వస్తాయని చెప్పారు.ఈ పోటీలకు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వచ్చారని,పోరాట స్ఫూర్తిని కొనసాగించడం చాలా గొప్ప విషయమని అభినందించారు.సుమారు 450 మంది క్రీడాకారులు వివిధ విభాగాలలో పాల్గొని సత్తా చాటి పతకాలను బంగారు, రజతం,కాంస్య పతకాలను గెలుచుకున్నాట్లు తెలిపారు.క్రీడాకారులందరికీ ఆల్ఫోర్స్ విద్యాసంస్థల వారి ఆధ్వర్యంలో భోజన వసతి కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాల కోచ్ లు మేనేజర్లు,న్యాయ నిర్ణేతలు పాల్గొన్నారు.




## విద్యార్థుల ఎదుగుదల ముఖ్యం కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

*కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:*

విద్యార్థులలో మానసిక ఎదుగుదలతో పాటు శారీరక ఎదుగుదల కూడా సమానంగా అవసరమని నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక మల్టీ పర్పస్ గ్రౌండ్‌లో హ్యాపీ సండే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీఎంఏ అధికారి షాహిద్ మసూద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా ముందుండాలని సూచించారు. మానసిక ఉల్లాసం కోసం క్రీడలు, వినోద కార్యక్రమాలు అవసరమని తెలిపారు. హ్యాపీ సండే కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఉత్సాహం పెంపొందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు యోగా, జుంబా డ్యాన్స్ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. స్వచ్ భారత్ కాన్సెప్ట్‌పై చిత్రలేఖన పోటీలు ఏర్పాటు చేయగా సుమారు వంద మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ దిలీప్ కుమార్, ఎంహెచ్ఓ సుమన్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ స్వామి, రమేష్‌తో పాటు పారిశుధ్య విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## సర్కార్ దవాఖానలో డాక్టర్ లేడు

*చిగురుమామిడి, ప్రభాత వార్త :*

చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం రోజు డాక్టర్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఆదివారం రోజు ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు అందుబాటులో ఉండవలసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది ఒక్కరు కూడా లేకపోవడం పలు విమర్శలకు తావిచ్చింది. కేవలం ఒకే ఒక్క స్టాప్ నర్స్ మాత్రమే హాస్పిటల్ కు వచ్చిన రోగులకు వైద్య సేవల్ని అందించడం గమనార్హం. ఇందుర్తి గ్రామం నుంచి మూడు సంవత్సరాల వయసు గల బాలిక కుక్క కాటుకు గురి అయ్యి చికిత్స నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తే డాక్టర్ లేకపోవడంతో ఆ బాలికకు సదరు స్టాఫ్ నర్స్ చికిత్స అందించడం జరిగింది. ఆదివారం రోజు సెలవు అనుకోని కాబోలు ఫార్మసిస్ట్ లేదు ల్యాబ్ టెక్నీషియన్ లేదు మెడికల్ ఆఫీసర్ లేకపోగా ఇతర సిబ్బంది కూడా ఎవ్వరు లేకపోవడం ఆదివారం రోజు కనిపించింది. పేదవారికి నాణ్యమైన వైద్య సేవలను అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఎన్నో రకాల వైద్య కార్యక్రమాలు చేపట్టినప్పటికీ కూడా పేదవారికి చేరలేకపోవడం దురదృష్టకరం.



## జిపి సిబ్బంది సేవలకు సన్మానం..

*మానకొండూర్,ప్రభాతవార్త :*

మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది సేవలను గుర్తించి శనివారం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో సన్మానం చేపట్టారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం ఈ నెల 6 న ప్రారంభమై నేటితో కార్యక్రమం ముగిసింది. చివరి రోజు కార్యక్రమంలో భాగంగా సానిటరీ వర్కర్లకు సన్మానం, పి పి ఈ కిట్ల పంపిణీ, జి పి సిబ్బందికి వైద్య సేవలు నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా గ్రామాల సర్పంచులు జి పి సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి, దుస్తులను పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచులు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా జీవించడం కోసం జి పి సిబ్బంది తన ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం కోసం వారు చేస్తున్న సేవలను కొనియాడారు. గ్రామ ప్రజలు జిపి సిబ్బంది పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకుంటూ వారిని గౌరవించాలన్నారు. పల్లెల్లో ప్రజలు ఆరోగ్యంగా ఉన్నారు అంటే జిపి సిబ్బంది కృషి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, జిపి సిబ్బంది పాల్గొన్నారు.



## పోచమ్మ తల్లి చల్లంగా చూడు..ఊరురా...బోనాలు చేపట్టిన భక్తులు

*మానకొండూర్, ప్రభాతవార్త :*

పోచమ్మ తల్లి ప్రజలను చల్లంగా చూడు తల్లి అంటూ భక్తులు బోనాలు చేపట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం మండలంలోని వెల్ది, లక్ష్మీపూర్, లింగాపూర్, మానకొండూరు, కొండపలకల, అన్నారం, వేగురుపల్లి, ఊటూరు, శ్రీనివాస్ నగర్, రంగపేట, గంగిపల్లి, గట్టు దుద్దెనపల్లి గ్రామాలలో అన్ని వర్గాల ప్రజలు పోచమ్మ తల్లికి ఇంటింటా బోనాలు చేపట్టి, డప్పు చప్పులతో ర్యాలీగా మహిళలు బోనాలు ఎత్తుకొని పోచమ్మ దేవాలయానికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఉగాది పండుగ పురస్కరించుకొని ప్రతి యేటా పోచమ్మ తల్లికి బోనాలు చేపట్టడం ఆనవైతి అన్నారు. పిల్లాపాపలను పాడి పశువులను, పంటలను, ప్రజలను చల్లంగా చూడు తల్లి అంటూ ఆయా గ్రామాల సర్పంచులు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు.



## అమృత్ మిత్ర మహోత్సవం..

### కరీంనగర్ మహిళకు అవకాశం

*కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:*

నగరపాలక సంస్థ జ్యోతి నగర్‌కు చెందిన స్వశక్తి మహిళ దయ్యాల హరిత శ్యామ్ న్యూఢిల్లీ భారత మండపంలో మార్చి 13న నిర్వహించిన అమృత్ మిత్ర మహోత్సవంలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ అమృత్ పథకం కింద హరిత అమృత్ మిత్రగా ఎంపికై జ్యోతి నగర్ వాటర్ ట్యాంక్ నిర్వహణలో సేవలందిస్తున్నారు. తెలంగాణలోని ఐదు మున్సిపల్ కార్పొరేషన్ల నుంచి ఎంపికైన ఐదుగురు మహిళల్లో హరిత ఒకరు. తొలి సారిగా విమానంలో ఢిల్లీకి వెళ్లి కార్యక్రమంలో పాల్గొనడం జీవితంలో మరపురాని అనుభూతిగా ఉందని ఆమె తెలిపారు. అవకాశం కల్పించిన అధికారులు, శ్రీ చైతన్య పొదుపు సంఘం ప్రతినిధులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



## ఈద్గాలో అభివృద్ధి పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో గల ఈద్గాలో ఆదివారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు.13వ వార్డులో ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదినం పురస్కరించుకొని నమాజ్ చేసుకోవడం కోసం వెళ్ళే ఈద్గాలో ఎన్నికల సమయంలో స్థానిక కౌన్సిలర్ ఎగిత సుజాతఅశోక్ ఈద్గాలో నమాజ్ చేసుకోవడం కోసం స్థలంలో మరమ్మతులు చేపిస్తామని ఇచ్చిన హామీని గెలిచిన నెల రోజుల వ్యవధిలోనే పనులు ప్రారంభించిన ఎగిత సుజాత అశోక్ ని మున్సిపల్ చైర్మన్ అభినందించారు. ఎవరైనా ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇస్తారు కానీ ఎగిత సుజాతఅశోక్ హామీలు అమలు చేస్తున్నారని అందరూ కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని మన పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుంచాలని కోరారు



## వాకర్స్ సమస్యల పరిష్కారానికి కృషి
## -- చైర్ పర్సన్ సుహాసిని

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**
హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఉన్న వాకర్స్ సమస్యలను పరిష్కరిస్తానని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఆమె వాకర్స్ తో కలిసి మైదానంలో పర్యటించారు. ఈ సందర్భంగా వాకర్స్ సమస్యల గురించి అందరిని అడిగి



తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... శారీరక ఆరోగ్యం కోసం ప్రతిరోజు వందలాది మంది వాకర్స్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానముకు వస్తున్నారని, వారికి ఉన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. వాకర్స్ కోసం టాయిలెట్లు త్వరలో నిర్మించడం జరుగుతుందని, వాకింగ్ ట్రాక్ పూర్తి అయ్యేలా అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తాళ్లపెల్లి రమేష్, ఇల్లందుల సమ్మయ్య, బొరగాల మొగిలి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొమురవెల్లి హరిప్రసాద్, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు ముషం రాజేందర్, కందాల రమేష్, నాయకులు కోయల్కార్ బాలాజీ, ఉప్పు శ్రీనివాస్ పటేల్, పున్నం చందర్, భీమగోని సురేష్, కేశిరెడ్డి నరసింహా రెడ్డి, మాజీ అధ్యక్షులు గోవర్ధన్, పాక సతీష్, బత్తుల రాజలింగం, వేల్పుల రత్నం, పొడిశెట్టి వెంకట రాజం పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన కాన్షీరాం 92వ జయంతోత్సవం

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**
బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఆశయాలను ఆచరణలో ఓట్ల రూపంలో అమలు చేసి నిరూపించి భారతదేశంలో అతిపెద్ద రాష్ట్రం ఉత్తరప్రదేశ్ లో బహుజన రాజ్యాన్ని స్థాపించిన మాన్యశ్రీ కాన్షీరామ్ 92వ జయంతి ఆడేపు సురేందర్ అధ్యక్షతన సిర్సపల్లి క్రాస్ రోడ్ వద్ద ఘనంగా జరిగింది. ముందుగా కాన్షీరామ్ చిత్రపటానికి నాయకులందరూ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని మాట్లాడుతూ అంబేద్కర్ కలలు కన్న బహుజన రాజ్యాధికారాన్ని ఆచరణలో అమలు చేసి నిరూపించిన నిజమైన అంబేద్కర్ వారసుడు కాన్షీరామ్ అని ఆయన సేవలను కొనియాడారు. కాన్షీరామ్ చతురతను, రాజనీతిజ్ఞతను అంకితభావాన్ని స్ఫూర్తిగా తీసుకొని బీసీ, ఎస్సీ, ఎస్టి, మైనారిటీ వర్గాలు రాజ్యాధికారంలోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు ఇల్లందుల సమ్మయ్య, బొరగాల మొగిలి, ఖాలిక్ హుస్సేన్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు రుద్రారపు రామచంద్రం, ఆకినపల్లి శిరీష ప్రవీణ్, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, వేల్పుల



రత్నం, కనకం వెంకటస్వామి, రాం రాజేశ్వర్, మేకల రవీందర్, ఎర్ర శ్రీధర్, మట్టేడ ప్రకాష్, కండె తిరుపతి, మిడిదొడ్డి సంపత్, ఎర్ర రాజు, గడిపే సహోదర్, బొడిగె మల్లయ్య, అంబాల రవీందర్, మొలుగూరి కొమురయ్య, రుద్రారపు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం......

**.వీణవంక, ప్రభాత వార్త:**
వీణ వంక మండలం లోని బ్రాహ్మణ పల్లి, కనపర్తి గ్రామాల్లో 99 రోజుల



ప్రణాళిక లో భాగంగా సర్పంచులు మండల కుమార్, మహకల ఉమా శ్యామ్ సుందర్ రెడ్డి, ఉపసర్పంచులు పర్లపెల్లి బొందయ్య, గాజుల రవీందర్ తో పాటు వార్డు సభ్యులు ఆయా గ్రామాల పంచాయతీల కార్యదర్శుల ఆధ్వర్యములో పారిశుద్ధ్య కార్మికుల కు దుస్తులను అందజేసి, ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో వార్డు సభ్యుడు పర్లపల్లి తిరుపతి, మాజీ సర్పంచ్ పులి ప్రకాష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సొంత గ్రామం సింగాపూర్ లో ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశానికి హాజరైన ప్రణవ్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**
ఏళ్ల తరబడి కలలు కన్న సొంతింటి కల నెరవేరుతున్న శుభ సందర్భంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం హుజూరాబాద్ మండల పరిధిలోని సింగాపూర్ గ్రామంలో శనిగరపు రజిత శంకర్ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడి నూతన గృహ ప్రవేశానికి ముఖ్య అతిథిగా ప్రణవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయి గృహప్రవేశాలకు వెళ్లారని, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా చూస్తామని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇళ్లు కేటాయించామని, మరల రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఇల్లు ఇస్తున్నామని, దీని ద్వారా లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారని అన్నారు. రాబోయే రోజుల్లో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లు ప్రభుత్వం కేటాయిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగాపూర్ గ్రామ సర్పంచ్ సంపత్, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రైతు దీక్షకు అనుహ్య స్పందన

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**
ఈనెల 14న రైతు సమస్యలను తీర్చాలంటూ రైతు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నాయకుడు ముచ్చ సమ్మిరెడ్డి చేపట్టిన దీక్షకు రాజకీయాలకతీతంగా అన్ని పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు మద్దతు పలకడంతో ప్రజల్లో, అధికారుల్లో అనుహ్య స్పందన లభించింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని, పెట్టుబడి సాయం రైతు భరోసాను కల్పిస్తామని, రైతులకు ఎరువుల కొరత లేకుండా చేస్తామని, మద్దతు ధర కల్పిస్తామని చెప్పినప్పటికి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ మాట మరిచిపోవడంతో రైతులు వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో పడింది. దీంతో రైతు పరిస్థితి తీవ్ర దయనీయ స్థితిలో ఉండడంతో రైతు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కార మార్గాన్ని వెతికే క్రమంలో నిరవధిక దీక్ష రైతు ప్రజా సంఘాల జేఏసీ ముందుకు తీసుకొని వచ్చింది. హుజురాబాద్ మండలం దమ్మక్కపేట గ్రామానికి చెందిన ముచ్చ సమ్మిరెడ్డి నిరవధిక దీక్షకు సిద్ధం కాగా రైతు జేఏసీ నాయకులు పోలాడి రామారావు, మర్రి వెంకటస్వామి, గూడూరు స్వామి రెడ్డి, పోరెడ్డి కిషన్ రెడ్డి, రామ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మహేందర్ రెడ్డి, ఎడవెల్లి కొండల్ రెడ్డి, కంకణాల సరోజన ఇంద్రసేనారెడ్డి, శ్యాంసుందర్, రమణారెడ్డి, భాస్కర్, జనార్ధన్, బండ శ్రీనివాస్, ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా నాయకులు అంబటి జోజి రెడ్డి, మిల్కూరి వాసుదేవ రెడ్డి, తునికి సమ్మయ్య లాంటి అనేక మంది నాయకులు, ప్రజాసంఘాల నాయకులు మద్దతుతో దీక్ష ప్రారంభించారు. శనివారం ప్రారంభించిన దీక్షతో రైతు సమస్య పట్ల తీవ్రమైన చర్చ జరిగింది. రైతులు ఇబ్బంది పడుతున్నారు అనే విషయాన్ని మరోసారి స్పష్టం కావడంతో ప్రభుత్వంలో, అధికారుల్లో కొంత చలనం వచ్చిందని చెప్పవచ్చు. రైతు సమస్యలను అశ్రద్ధ చేస్తే నిరసన దీక్షలతో పాటు ఉద్యమాలు కూడా ప్రారంభమవుతాయని ప్రభుత్వానికి చెప్పినట్లు అయింది. రైతు భరోసా ఇవ్వడంలో ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యంను నిరసిస్తూ రైతు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక దీక్షను ఆదివారం రైతు జేఏసీ జాతీయ అధ్యక్షులు పోలాడి రామారావు, ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర నాయకులు తునికి సమ్మయ్య, రైతు నాయకుడు ముచ్చ సమ్మిరెడ్డికి నిమ్మరసం ఇవ్వడంతో దీక్ష ముగిసింది. దీక్షతో ప్రభుత్వంలో చలనం రావడం సంతోషకరమని పలువురు రైతు సంఘాల నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు అంబటి



జోజి రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కాశిరెడ్డి మహేందర్ రెడ్డి, చోటేమియా, ఎడవల్లి కొండల్ రెడ్డి పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## వార్డులలో డ్రైనేజీ సమస్య లేకుండా చర్యలు చేపడతాం.....
### మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**
జమ్మికుంట పట్టణంలో పెరిగిన జనాభాకు అనుగుణంగా అన్ని వార్డులలో నెలకొన్న ప్రధాన సమస్య అయిన డ్రైనేజీ సమస్యను పరిష్కరించడానికి చర్యలు చేపడతామని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని 13వ, 14వ, 29వ వార్డులలో స్థానిక కౌన్సిలర్లు ఎగిత సుజాత



అశోక్, మైస శిరీషరవి, మాచెర్ల రాజు లతో కలిసి మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) సందర్శించారు. ప్రధాన సమస్యగా నల్ల కలెక్షన్లు కొన్ని గృహాలకు రావడం లేదని చొరవ తీసుకొని ప్రతి ఇంటికి నల్ల కలెక్షన్ ఏర్పడేలాగా చూడవాలని స్థానిక వార్డు ప్రజలు చైర్మన్ కు తెలపడం జరిగింది. ఆయన వెంటనే స్పందించి స్థానిక అధికారికి తెలిపి వార్డులోని ప్రతి గృహానికి నల్ల కలెక్షన్ ఉండేలా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వార్డులోని పలువురు ప్రజలు చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)ని మర్యాదపూర్వకంగా వారి గృహాలకు ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. 14వ వార్డులో కొందరు డ్రైన్ సమస్య ఉందానీ సిసి రోడ్డు కావాలని చైర్మన్ ని కోరారు. 29వ వార్డులో సైతం డ్రైన్ సమస్య ప్రధానంగా ఉందని తెలిపారు. చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ జమ్మికుంట అన్ని వార్డులలో ముఖ్య సమస్య డ్రైనేజ్ పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా లేదు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు అయ్యే విధంగా కృషిచేసి సమస్యల పరిష్కారం అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జక్కే రవీందర్ పిట్టల అనీల్, దొడ్డే శ్రీకాంత్ పొడేటి అనిల్ బోళ్ళ కార్తీక్ సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, శ్రీకాంత్ వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ఆడపిల్ల పెళ్లికి రూ10016 అందజేసి ఎన్నికల హామీని నెరవేర్చిన 9వ వార్డ్ కౌన్సిలర్ రాము...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**
జమ్మికుంట మున్సిపాలిటీలో ఇటీవల జరిగిన ఎన్నికల్లోజమ్మికుంట పట్టణంలోని 9వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ పొనగంటి రాము ఎన్నికల ప్రచారంలో మాట ఇచ్చిన ప్రకారం 9వ వార్డులో ఆడపిల్ల పెండ్లికి రూ 10016 ఆడపిల్ల పుడితే రూ 5016 ఫిక్స్ చేసి బాండ్ ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు ఆదివారం 9వ వార్డులో కంది స్వరూప మల్లయ్య కుమార్తె వివాహానికి 9వ వార్డ్ కౌన్సిలర్ పొనగంటి రాము ఆయన సతీమణి పొనగంటి స్వప్న సతీ సమేతంగా పెళ్లికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి రూ 10016 అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రాము మాట్లాడుతూ మాట ఇచ్చిన ప్రకారము కట్టుబడి ఉంటానని 9వ వార్డులో ఇకముందు ఏ ఆడబిడ్డ పెళ్లి అయినా అమ్మాయి జన్మించిన వార్డులోని ప్రజలకు ఏ ఆపద వచ్చిన వారి వెంటే ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, యువకులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి కార్మిక హక్కుల కోసం ఏఐటియుసి పోరాటం కొనసాగుతుంది

## యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్-ఏఐటియుసి నిరంతరం పోరాటం చేస్తుందని యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం గోదావరిఖనిలోని భాస్కర్‌రావు భవన్‌లో జీడీకే-1 ఇంక్లైన్‌కు చెందిన యువ కార్మికులు ఏఐటియుసిలో చేరిన సందర్భంగా వారికి కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎల్లా గౌడ్ మాట్లాడుతూ, 1942 నుంచే కార్మిక హక్కుల కోసం పోరాటాలు, సమ్మెలు నిర్వహించి కార్మికులకు అనేక హక్కులు సాధించిన చరిత్ర ఏఐటియుసికి ఉందన్నారు. సింగరేణిలో ఇప్పటివరకు జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏడు సార్లలో నాలుగు సార్లు ఏఐటియుసి విజయం సాధించి కార్మిక సంక్షేమానికి కీలక పాత్ర పోషించిందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణిపై నిరక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నాయని ఆయన విమర్శించారు. కొత్త గనుల కేటాయింపులు చేయకుండా, ఇప్పటికే ఉన్న గనులు మూతపడే పరిస్థితులు తీసుకొస్తున్నారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా కార్మిక సంఘాలు పోరాడుతున్నాయని, సింగరేణిలో వాటి అమలు నిలిపివేయాలని యాజమాన్యాన్ని కోరినట్లు చెప్పారు. పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 17న గనులు, విభాగాల వద్ద ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే 18 నుంచి 30 వరకు సేవ్ సింగరేణి" పేరుతో గోలేటి



నుంచి కొత్తగూడెం వరకు పోరు జాత నిర్వహించి హెడ్ ఆఫీస్ ముట్టడికి సిద్ధమవుతున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా ఈ నెల 22న పోరు జాత గోదావరిఖనికి చేరుకుంటుందని, గోదావరి బ్రిడ్జి వద్ద స్వాగతం పలుకుతూ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి చౌరస్తాలో కార్నర్ మీటింగ్ నిర్వహిస్తామని చెప్పారు. సింగరేణిలో ఏసీబీ విచారణ పేరుతో నిలిపివేసిన మెడికల్ బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలని, విజిలెన్స్ కేసుల కారణంగా ఉద్యోగాలు కోల్పోయిన కార్మికుల డిపెండెంట్లకు ఉద్యోగాలు ఇవ్వాలని, రూ.51 వేల బకాయిలు చెల్లించాలని, డిస్మిస్ చేసిన కార్మికులను తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కొత్త గనుల కేటాయింపు, అలవెన్సులపై ఇన్‌కమ్ ట్యాక్స్‌ను యాజమాన్యమే భరించడం, స్ట్రక్చర్ సమావేశాల్లో అంగీకరించిన డిమాండ్ల అమలుకు సర్క్యులర్లు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ-1 బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.ఏ. గౌస్, నాయిని శంకర్, ఉప్పులేటి తిరుపతి, వినయ్ కుమార్, కార్యాలయ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతే ప్రాధాన్యం.. రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

## -ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యమని, సుల్తానాబాద్ మున్సిపల్ ఎనిమిదో వార్డు మార్కండేయ కాలనీకి వెళ్లే బీటీ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అధికారులను ఆదేశించారు. ఆదివారం ఉదయం స్థానిక కౌన్సిలర్ చింతల రాజు సూచనతో మూలమలుపు వద్ద ప్రమాదకరంగా మారిన రహదారిని ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలకు కారణమయ్యే విధంగా ఉన్న మలుపు వద్ద రహదారిని సక్రమంగా నిర్మించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. రహదారి పనులను వేగవంతం చేసి త్వరలోనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా



గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, ఊట్ల వరప్రసాద్, సాయిరి మహేందర్, దాన్నాయక్ దామోదర్ తదితర నాయకులు, స్థానిక ప్రజలు

# ఎమ్మెల్యే సహకారంతో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తాం

## మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సహకారంతో సుల్తానాబాద్ పట్టణంలో వాకర్స్ కోసం వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ తెలిపారు. ఆదివారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఆయిల రమేష్ చేసిన వినతిని పరిశీలించి వాకర్స్‌కు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన ఇతర సౌకర్యాలు కూడా కల్పిస్తామని తెలిపారు. ప్రజల సహకారంతో సుల్తానాబాద్ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సెక్రటరీ మంద శ్రీనివాస్ గౌడ్, ముఖ్య సలహాదారు మాదరబోయిన రాజేంద్రప్రసాద్ తదితర వాకర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుధ్య కార్మికుల కృషి అభినందనీయం

### -సర్పంచ్ పేర్క రిబ్కా సంతోష్

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుధ్య కార్మికుల కృషి అభినందనీయమని కొత్తపల్లి సర్పంచ్ పేర్క రిబ్కా సంతోష్ వెల్లడించారు. పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో 99 రోజుల కార్యక్రమం సందర్భంగా పారిశుధ్య కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సేవలను సమాజం గౌరవించాలని కోరారు. గ్రామాన్ని శుభ్రంగా ఉంచడంలో వారు పడుతున్న శ్రమ వెలకట్టలేనిదని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సురేందర్ రావు, ఉప సర్పంచ్ శిలారపు శ్రీనివాస్, వార్డు సభ్యులు మెట్టు రాజేందర్, పేర్క రాజేందర్, కలవేన సతీష్, సురంపల్లి అజయ్, తాటిపాముల స్వరూప నర్సయ్య, కనుకుంట్ల లక్ష్మీ మల్లయ్య, కారోబార్ శ్రీనివాస్, సిబ్బంది ఇజ్రాయిల్, కనకయ్య, రాజయ్య, కొమురయ్య, స్వరూప తదితరులున్నారు.

## గ్రామ అభివృద్ధిలో పంచాయతీ సిబ్బంది పాత్ర అమోఘం

### సర్పంచ్ ఓదెల శ్రీనివాస్

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



గ్రామ అభివృద్ధిలో పంచాయతీ సిబ్బంది పాత్ర అమోఘమని చీకురాయి సర్పంచ్ ఓదెల శ్రీనివాస్ వెల్లడించారు. ఆదివారం పెద్దపల్లి మండలం చీకురాయి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సిబ్బందికి నూతన వస్త్రాలు పంపిణీ చేసి వారిని గౌరవించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా ప్రశంసించారు. వారి సేవలు గ్రామానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాలసాని ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి శంకరయ్య, వార్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హమాలి కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

## పెద్దపల్లి బజార్ అండ్ మార్క్ ట్రేడ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు రాజన్న

ఎ్నద్దపల్లి, ప్రభాతవార్త:

హమాలి కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పెద్దపల్లి బజార్ అండ్ మార్క్ ట్రేడ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు రాజన్న డిమాండ్ చేశారు. వరంగల్ వేదికగా జరుగుతున్న హమాలి మహా గర్జన సభకు పెద్దపల్లి నుండి ఆదివారం హమాలి కార్మికులు భారీగా తరలివెళ్లారు. పెద్దపల్లి అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద ర్యాలీని ప్రారంభించిన జిల్లా ప్రధాన కార్యదర్శి, ఏజీపి, కౌన్సిలర్ ఉప్పు రాజన్న మాట్లాడుతూ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఎఫ్సిఐ, సిడబ్ల్యూసి, ఎస్డబ్ల్యూసి, సిసిఐ గోదాములు, రైస్ మిల్లులు, మార్కెట్లలో శ్రమిస్తున్న కార్మికుల పరిస్థితి దయనీయంగా ఉందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో కార్మికుల కష్టాలను ఎవరూ పట్టించుకోలేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి స్పందించి, కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటుతో పాటు, వారికి సొంత గృహాలను అందించాలని విజ్ఞప్తి చేశారు. తరలివెళ్లిన వారిలో కొలిపాక సది, పొన్నగంటి లింగయ్య, లక్ష్మణ్, భూతగడ్డ సందీప్, కుంభం అరవింద్, శంకర్, రాజు, మల్లేష్, శ్రీనివాస్, సుధాకర్, శంకరయ్య, పెద్ద సంఖ్యలో కార్మికులున్నారు.



## గ్రామ సిబ్బంది పని తీరుపైనే గ్రామ అభివృద్ధి ఆధారపడి ఉంటుంది



చొప్పదండి ప్రభాతవార్త:

గ్రామ సిబ్బంది పనితీరు పైననే గ్రామ అభివృద్ధి ఆధారపడి ఉంటుందని రేవెల్లి సర్పంచ్ బందారపు అజయ్ కుమార్ గౌడ్ అన్నారు ఈ మేరకు ప్రజా పాలన ప్రగతి నివేదిక లో భాగంగా ఆదివారం గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లను సిబ్బందిని ఘనంగా సన్మానించారు . కార్మికులకుసంబంధించిన వస్తువులను అందజేసివారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బంధారపు అజయ్ కుమార్ గౌడ్ ఉప సర్పంచ్ అంజయ్య వార్డు సభ్యులు కుమార్ చంద్రయ్య శ్యామల శైలజ సిబ్బంది పోచయ్య రాజు సదానందం కర్ణాకర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు

## వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్టాపన



మల్యాల/ ప్రభాతవార్త

మండలంలోని తాటిపల్లిలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఈ నెల 12 నుండి ఆలయ ప్రతిష్టాపన ఉత్సవాల లో భాగంగా, విశ్వకర్మ పతాకావిష్కరణ, గణపతి పూజ, కంకణ దారుణ, పుణ్యాహవాచనం, మంత్రపుష్పం, నవగ్రహ మంత్రం, విగ్రహాలకు పవిత్ర జలాలతో అభిషేక కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు, కాగా ఆదివారం ఆలయంలో విగ్రహ ప్రతిష్ట రోటి గూడ మోనస్వామి ఆధ్వర్యంలో జరిగాయి, కార్యక్రమంలో జగిత్యాల డిఎస్పి రఘుచందర్ తోపాటు పలువురు విశ్వకర్మ సంఘ నాయకులు, లక్ష్మణ చారి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు,

## కొండగట్టు అంజన్న సన్నిధిలో రద్దీ

మల్యాల /ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది, ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి భక్తులు వచ్చి శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు, దీంతో క్యూ లైన్లు రద్దీగా



మారగా, ప్రసాదం కౌంటర్ల వద్ద కూడా భక్తులు సందడి నెలకొంది, కాగా, రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ఐపీఎస్ అధికారి నునావత్ ప్రవీణ్ నాయక్ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకున్నా, అలా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించారు,

## కాన్షిరామ్ సేవలు చరిత్రపుటల్లో చిరస్థాయిగా నిలుస్తాయి



చొప్పదండి ప్రభాతవార్త:

కాన్షీరామ్ సేవలు చరిత్రపుటల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని పురపాలక సంఘం చైర్ పర్సన్ వడ్లూరి సరితా శ్రీనివాస్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగాగౌడ్ అన్నారు ఈ మేరకు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పట్టణ శాఖ ఆధ్వర్యంలో సఅంబేద్కర్ విగ్రహం వద్ద కాన్షీరామ్ 92వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించగా వారు పాల్గొని మాట్లాడారు.15మార్చి 1934 లో పంజాబ్ రాష్ట్రం లోని రోపార్ జిల్లా కవాసుపూర్ గ్రామంలో చమురు కులములో ఆయన జన్మించారు. అని తెలిపారు జ్యోతిరావు పూలే, పెరియరు, చత్రపతి సాహు మహారాజ్, నారాయణ గురు స్వామి, అంబేద్కర్ ల ప్రబోధాలతో పేదల రాజ్యం కోసం బయలుదేరిన ఉన్న వ్యక్తి కాన్సిరాం అని పేర్కొన్నారు. .కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ వడ్లూరి అనూష శ్యామ్ సుందర్ , 9వ వార్డు కౌన్సిలర్ గుర్రం రాజేందర్ రెడ్డి , 10వ వార్డు కౌన్సిలర్ గుర్రం సుజిత రెడ్డి , మండల అధ్యక్షులు కడారి గంగరాజు , మండల ప్రధాన కార్యదర్శి కళ్లేపెల్లి అరవింద్ ఉద్యోగులు మాచర్ల దినకర్ , కొత్తూరి సుధాకర్ ,అంజయ్య ,రిటైర్డ్ ఉద్యోగులు ఎనగందుల రాజయ్య ,మాజీ పట్టణ అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్ , కొలపురి ప్రభాకర్, కొత్తూరి అశోక్, కొత్తూరి శ్రీనివాస్,గుడిసెల శ్రీకాంత్ , పెద్దెల్లి అనిల్,దీకొండ హరీష్, కడారి హరీష్,అనంతుల నరేష్, కడారి సాయి, పులిపాక సాయి, కడారి సాయి తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి ఎమ్మెల్యే ఆర్థిక చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పురపాలక సంఘంలో కార్మికునిగా పనిచేస్తున్న ఎలగుర్తి రాకేష్ శిరీష దంపతుల వివాహానికి చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు అనంతరం ఆర్థిక చేయూతగా 20వేల నగదును అందజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరితా శ్రీనివాస్ వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్యగౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షుడు నిజానపురం చందు కౌన్సిలర్లు కొట్టే సునీత అశోక్ కన మల్ల రాజశేఖర్ వడ్లూరి అనూష శ్యామ్ కుమార్ ఒలుగొత్తుల సురేష్ గుర్రం రాజేందర్ రెడ్డి గుర్రం సుజిత్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు

## రెడ్డి సంఘం అధ్యక్షునిగా ఒంటెల గంగారెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త:



పరిధిలోని గుంవన్లావురార్ గ్రామంలోని రెడ్డి సంఘం అధ్యక్షునిగా ఒంటెల గంగారెడ్డి ఎన్నికయ్యారు ఈ మేరకు ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన కూర్మాచలం రత్నాకర్ బొడిగ రాములు వీరు ఎన్నికను అధికారికంగా ప్రకటించారు ఈ మేరకు ఆదివారం సంఘ సభ్యులు సమావేశమై ఎన్నికలను నిర్వహించారు మొత్తం 122 ఓట్లు ఉండగా బరిలో ఇద్దరు నిలిచారు కోస్నా శ్రీనివాసరెడ్డికి 35 ఓట్లు రాగా ఒంటెల గంగారెడ్డికి 82 ఓట్లు వచ్చాయి 47 ఓట్ల మెజార్టీతో రెడ్డి సంఘం అధ్యక్షునిగా గంగారెడ్డి ఎన్నికయ్యారు ఉపాధ్యక్షులుగా ఎడవల్లి రాజిరెడ్డి ప్రధాన కార్యదర్శిగా వెల్మ బాపిరెడ్డి కోశాధికారిగా రూపురెడ్డి హనుమంత రెడ్డి ఎన్నికయ్యారు ఎన్నికైన నూతన పాలకవర్గాన్ని పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు

# చొప్పదండి వార్త



## విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన



చొప్పదండి ప్రభాతవార్త:

అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సైనిక్ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ మేరకు మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని సాంఘిక సంక్షేమ శాఖ సైనిక్ పాఠశాల విద్యార్థులకు అగ్నిమాపక సిబ్బంది అవగాహన కార్యక్రమాన్ని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించి పలు అంశాలపై అవగాహనకల్పించారు. అగ్ని ప్రమాద బాధితులను ఎలా రక్షించాలి మంటల నుండి ఎలా తప్పించుకోవాలి అనే అంశాలు విద్యార్థులకు వివరించారు. నీటిలో మునిగిపోతున్న వారిని ఎలా కాపాడాలి వంటి అత్యంత కీలకమైన అంశాలపై వారు విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. విద్యార్థులు ఈ ప్రదర్శనలను వివరణలను ఎంతో ఆసక్తిగా వీక్షించారు, . ఈ అవగాహన కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది ఎం .కిషన్ (లీడింగ్ ఫైర్‌మెన్), కె శ్రవణ్ (ఫైర్ ఫైటర్ టెక్నికల్), ఈ. నాగరాజు (ఫైర్ ఫైటర్), టి సందీప్ (ఫైర్ ఫైటర్), మరియు ఎన్. నరేందర్ (ఫైర్ ఫైటర్) తో పాటు పాఠశాల ప్రిన్సిపల్ లింగయ్య సిబ్బంది, ఆర్మీ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు లచ్చన్న ఆర్థిక చేయూత



చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన చిలుక ప్రదీప్ కుమార్ తాటికొండ సాయికిరణ్ లు గత కొద్ది రోజుల కిందట చాకుంట ఎక్స్ రోడ్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా మృతుల కుటుంబాలను సామాజికవేత్త తుడి లచ్చన్న సందర్శించి మృతులచిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులను అర్పించారు వారి తల్లిదండ్రులను ఓదార్చి సానుభూతి తెలిపి సంతాపం ప్రకటించారు అనంతరం వృత్తుల కుటుంబాలకు పదివేల నగదును అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా ఆయనను పలువురు ప్రత్యేకంగా అభినందించారు

## ఘనంగా పోచమ్మ బోనాలు

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని కాట్నాపల్లి గ్రామంలో ఊరిపోచమ్మ బోనాలను నేత కానీ కుల సామాజిక వర్గం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మహిళలందరూ సాంప్రదాయబద్ధంగా బోనాలను వేపరిమాలతో అలంకరింపజేసి బొట్టు పెట్టి మహిళలు పురవీధుల గుండా సాంప్రదాయ బద్ధంగా పోచమ్మ దగ్గరికి వెళ్లి మొక్కులను చెల్లించుకున్నారు అందరి ఇండ్లలో సిరులు పండాలని ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో పలు కుల పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు

# నిరుపేదలందరికీ ఇందిరమ్మ గృహాలను అందిస్తాం

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి ప్రభాతవార్త:





నిరుపేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ గృహాలను నిర్మించి ఇస్తామని,పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష ్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు..చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు..ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో మిగిలిపోయిన నిరుపేదలందరికీ దశలవారీగా గృహాలను అందిస్తామన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణాల రవీందర్ రెడ్డి, పుల్కం మోహన్, లచ్చయ్య, నారాయణ, నారాయణ, దాసు,చంటి ప్రసాద్, నేతికుంట జలపతి, సంతపురి బాలు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుడు కాన్షిరాం ఆశయాలను కొనసాగిద్దాం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



మహనీయుడు కాన్సిరాం ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించేలా కృషి చేయాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లయ్య, సర్పంచ్ కుంటేలి నాగరాజు కోరారు. ఆదివారం కోనరావుపేట మండలం సుద్దాలలో మాన్యశ్రీ విగ్రహ ఆవిష్కరణ కమిటీ అధ్యకులు దొబ్బల స్వామీ ఆధ్వర్యంలో కాన్షిరాం 92వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలువురు నాయకులు పూలమాలలు నివాళులర్పించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చెర్మన్ కచకాయల ఎల్లయ్య, గ్రామ సర్పంచ్ కుంటెల్లి నాగరాజు లు మాట్లాడుతూ అంబెడ్కర్ ఆశయాలను ముందుకు తీసుకెల్లి ఎస్సి , ఎస్టీ ,ఓబీసీ , మైనార్టీలు అణగారిన వర్గాల రాజ్యాధికారం కోసం పోరాడిన మహనీయుడన్నారు. బహుజనులను ఐక్యం చేసి ఉత్తర ప్రదేశ్ లో అత్యధిక సీట్లు గెలిచి తనకు ముఖ్యమంత్రి చేయడానికి అవకాశం ఉన్న పదవిని తృణప్రాయంగా వదిలివేసి, మాయావతి ముఖ్యమంత్రిని చేసిన గొప్పవాడన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సాయి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయిని ప్రభాకర్ రెడ్డి , వార్డు సభ్యులు బుర్ర రమేష్ , కనకసిద్దిరాములు , ప్రణీత భూమేష్ , ఉపాధ్యక్షుడు ప్రభాకర్ , కోశాధికారి శేఖర్ , మాజీ ఫ్యాక్స్ వైస్ చెర్మన్ మహేష్ , మాజీ ఎంపీటీసీ కాషవేణి మహేష్ , బీమ్ ఆర్మీ అధ్యక్షుడు ప్రవీణ్ , ప్రముఖ ఎన్నారై వెంకటేష్, నాయకులు దొబ్బల నరేష్ , కచ్చకాయల మహేష్ , బాలరాజు, నీరటి సంజీవ్ , గెంటే శ్రీనివాస్ , దేవయ్య , రాజయ్య , మాసం సుమన్ సంజీవ్ , దాసు , మహేష్ , బొడ్డు ప్రశాంత్, ఎర్రవెల్లి నరేష్,యువకులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో వేములవాడ పట్టణానికి చెందిన పద్మావతి నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది, ఈ వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ కటు కం మల్లేశం, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కొండ లక్ష్మణ్ గౌడ్ ప్రారంభించారు, పిల్లల వైద్యులు శివకుమార్, మహిళ ప్రసూతి వైద్యురాలు తేజస్విని ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు, గర్భిణీలకు, మహిళలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పర్శరాములు నాయకులు ఎండి, అజీమ్,ఏనుగుల లచ్చిరెడ్డి, న్యాత సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఊరంతా అండగా..
## బాధిత కుటుంబానికి నిత్యావసర వస్తువుల అందజేత

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

నిరుపేద వ్యక్తి మృతి చెందిన కుటుంబానికి ఊరంతా అండగా నిలిచింది.అంత్యక్రియల తోపాటు ఇంటి అవసరాల వరకు అండగా నిలిచారు.గ్రామానికి చెందిన ఉప్పుల రవి అనారోగ్య కారణంగా ఇటీవల మృతి చెందారు. రవి గల్ఫ్ బాట పట్టి అక్కడ సరైన ఉద్యోగం దొరక్క అనేక వ్యయప్రయాసలు పడి చివరికి ఆరోగ్యం సహకరించక ఇంటి కొచ్చాక మృతి చెందాడు. దీన స్థితిని చూసి గ్రామానికి చెందిన గురుక మహేష్ దర్మపురి ఎస్పై కుటుంబానికి అండగా నిలిచి, ఇంటికి అవసరమైన నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంతెన గీతాంజలి సంతోష్, ఉపసర్పంచ్ బుట్టి వంశీ, వార్డు సభ్యులు కుమ్మరి దేవదాస్ కుమార్, నితీష్, నవీన్, సందు రవిబాబు, కాంగ్రెస్ యువజన నాయకులు నాలుక వేణు, బైరగోని సుదర్శన్, గురుక బాలయ్య, మహిపాల్ రెడ్డి, గ్యాస్ మల్లేశం, కదిరె మల్లయ్య, జొర్రిగ మల్లేశం, వేణు, సందు రవి, కుమ్మరి దేవదాస్, సందు రవిబాబు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కామిండ్ల రాజు, భూమయ్య, కామెండ్ల చంద్రయ్య లు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త



## క్రీడల్లో యువత రాణించాలి

**-వాలీబాల్ క్రీడాకారులకు దుస్తులు అందజేత**

**-ఎన్నారై వెంకటేష్**

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



యువత క్రీడలో రాణించినప్పుడే చెడు వ్యసనాలకు దూరంగా ఉంటారని ప్రముఖ ఎన్నారై అంబోజ వెంకటేష్ సూచించారు. ఆదివారం మండలంలోని సుద్దాల గ్రామంలో మాన్యశ్రీ కాన్షిరాం జయంతి సందర్భంగా వాలీబాల్ జట్టుకు క్రీడా దుస్తులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుడు కాన్సిరం ఆశయాలను అనుసరించాలని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాటం చేసిన మహానుభావుడన్నారు. గ్రామీణ ప్రాంతాలు క్రీడాకారులకు కొదవలేదని, వారి ప్రతిభను వెలికి తీస్తే దేశ గౌరవాన్ని ప్రపంచ నలుమూలల చాటుతారని ఆకాంక్షించారు. మొదట కాన్షిరాం విగ్రహానికి పురమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం వితరణ

కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:



కోనరావుపేట మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన మొగిలిపాలెం రాజేశం కుటుంబానికి బియ్యం అందజేశామని మండల శాలివాహన సంఘం అధ్యక్షులు వంగపల్లి పర్శరాములు తెలిపారు. ఇటీవల మృతి చెందిన కుల బాంధవుడు రాజేశం మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం కల్పించాలని కోరుకున్నామన్నారు. 50 కిలోల బియ్యం ఆ కుటుంబానికి అందజేశారు. అనంతరం రాజేశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట వంగపల్లి రాము, కొమురయ్య, వంగపల్లి దేవరాజు, లింగం, గ్రామ కులసభ్యులు పాల్గొన్నారు.

## పారిశుధ్యకార్మికులకు సన్మానం

**చందుర్తి ప్రభాతవార్త:** చందుర్తి మండలం బండపల్లి, మల్యాల తదితర గ్రామాల్లో నూతన పాలకవర్గం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా గ్రామ సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, పాలకవర్గం ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ పారిశుధ్య కార్మికులను సన్మానించారు, ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ గ్రామంలో చెత్తను సేకరించి, డ్రైనేజీలను శుభ్రపరుస్తూ ప్రజల ఆరోగ్యానికి రక్షణగా నిలిచే పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లు కటకం మల్లేశం,మాందాల శారద వార్డు సభ్యులు.పంచాయతీ కార్యదర్శులు పర్శరాములు,నరేందర్ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా శత్రు రుద్ర మహాయాగం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని పాండవుల గుట్టపై శ్రీ జగత్ మునీశ్వర స్వామి ఆలయంలో ఆదివారం అష్టోత్తర శతకుండ సహిత శత రుద్ర మహాయాగం అంగరంగ వైభవంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రామారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ యాగంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉంటారని ఆయన తెలిపారు అనంతరం వేద పాఠశాల రజితోత్సవ వేడుకలను ఆశ్రమ పీఠాధిపతి బసవత్తుల రాజమోళి చారి ఆహ్వాన మేరకు వేడుకలలో పాల్గొన్నారు అనంతరం పీఠాధిపతి ఎమ్మెల్యే విజయ రమణారావును శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆశ్రమ అర్చకులు మండల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిరెడ్డి తిరుపతిరెడ్డి వైస్ ఛైర్మెన్ సబ్బని రాయమలు స్థానిక సర్పంచ్ బంగా రమేష్ స్థానిక ఉప సర్పంచ్ గోలి సుధాకర్ మాజీ మండల అధ్యక్షుడు డు గోపగాని సారయ్య గౌడ్ ఆయా గ్రామాల సర్పంచ్లు ఉప సర్పంచ్ లు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుంచి పెద్దకల్వలలో శ్రీ పర్వతాల మల్లికార్జునస్వామి జాతర మహోత్సవం

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామంలో శ్రీ పర్వతాల మల్లికార్జునస్వామి జాతర మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు యాదవ సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని సర్పంచ్ నార్ల కనకమ్మ పోలురాజు తెలిపారు. మార్చి 16 నుండి 19 వరకు నాలుగు రోజుల పాటు జాతర కార్యక్రమాలు కొనసాగనున్నాయని తెలిపారు. సోమవారం దిష్టికుంభంతో ప్రారంభమై, మంగళవారం సాయంత్రం 7 గంటలకు ఒగ్గు కథ, బుధవారం ఉదయం 10 గంటలకు అన్నప్రసాద కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. గురువారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం స్వామివారికి అభిషేకం, మధ్యాహ్నం 2 గంటలకు ఎడ్లబండ్ల ఊరేగింపు, సాయంత్రం 4 గంటలకు బోనాలు, సాయంత్రం 6 గంటలకు పెద్దపట్నం, స్వామివారి కళ్యాణం, మొక్కుబడులు కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## గ్రామ సేవలో పారిశుధ్య కార్మికుల కృషి వెలకట్టలేనిది

### -సర్పంచ్ నర్ల కనకమ్మ పోలురాజు

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



గ్రామ సేవలో పారిశుధ్య కార్మికుల కృషి వెలకట్టలేనిదని పెద్దకల్వల సర్పంచ్ నర్ల కనకమ్మ పోలురాజు కొనియాడారు. ఆదివారం పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సందర్భంగా కార్మికులకు ఆరోగ్య పరీక్షలు చేయించి, వారికి నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజారోగ్యాన్ని కాపాడుతున్న పారిశుధ్య కార్మికులను ఈ సందర్భంగా సన్మానించారు. అదేవిధంగా వాటర్ ట్యాంక్ శుభ్రం చేయడానికి ఆటంకంగా మారిన నిచ్చెన మరమ్మత్తు పనులను పూర్తి చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పర్స లక్ష్మి శంకర్, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్, వార్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ల కొరత.. కట్టెల పొయ్యి వైపు మళ్లిన వ్యాపారులు

మంథని ప్రభాతవార్త :



దేశవ్యాప్తంగా గ్యాస్ సిలిండర్ల కొరత నెలకొనడంతో ప్రజలు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. ఈ నేప థ్యంలో మంథని పట్టణంలో గ్యాస్ సిలిండర్ల కొరత ప్రభావం కనిపి స్తోంది. మంథని పట్టణంలోని రమేష్ చికెన్ సెంటర్ వద్ద గ్యాస్ సిలిండర్ దొరకకపోవడంతో వ్యాపారి రమేష్ ఇబ్బందులు పడుతున్నాడు. బ్లాక్ మార్కెట్లో ఒక సిలిండర్ ధర సుమారు రూ.3000 వరకు ఉండడంతో అంత మొత్తాన్ని చెల్లించే పరిస్థితి లేక, కట్టెల పొయ్యిని వెలిగించి తన పనులను నిర్వహిస్తున్నాడు. గ్యాస్ సిలిండర్లు అందుబాటులో లేకపోవడంతో మళ్లీ పాత రోజులు వచ్చినట్లుగా ప్రజలు చర్చించుకుంటున్నారు. గ్యాస్ సరఫరాను వెంటనే సాధారణ స్థితికి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

## కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు

### -హరిపురం సర్పంచ్ మెంగని సమత తిరుపతి

ముత్తారం, ప్రభాతవార్త:



కార్మికుల సంక్షేమమే లక్ష ్యంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు హరిపురం సర్పంచ్ మెంగని సమత తిరుపతి తెలిపారు. ముత్తారం మండలం హరిపురంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం సందర్భంగా పారిశుధ్య కార్మికులకు ఆదివారం నిత్యావసర వస్తువులు, యూనిఫాంలను పంపిణీ చేశారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న కార్మికుల కృషి అభినందనీయమని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కూస తిరుపతి, వార్డు సభ్యులు రామంచ స్వరూప, రాజేష్, ఏజ్జ లత తిరుపతి, అడ్డురి మోహన్, కార్యదర్శి నవ్య, సిబ్బంది రవి, లింగయ్య పాల్గొన్నారు.

## మల్టీపర్పస్ వర్కర్ల సేవలు అభినందనీయం

### -సర్పంచ్ నక్క రాజేశ్వరి రాజయ్య

ముత్తారం, ప్రభాతవార్త:



మల్టీపర్పస్ వర్కర్ల సేవలు అభినందనీయమని ఖమ్మంపల్లి సర్పంచ్ నక్క రాజేశ్వరి రాజయ్య పేర్కొన్నారు. ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా మల్టీపర్పస్ వర్కర్లకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. గ్రామాభివృద్ధిలో సిబ్బంది పోషిస్తున్న పాత్ర వెలకట్టలేనిదని ఈ సందర్భంగా సర్పంచ్ కొనియాడారు. వారి శ్రమను గుర్తించి ప్రోత్సహించడం సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కార్కూరి సతీష్, వార్డు సభ్యులు నా రోజు రమేష్, అల్లం శేఖర్, దొమ్మటి రాజేందర్, మంతిని రాజేశ్వరి, సమ్మయ్య, పంచాయతీ కార్యదర్శి బద్రి నాయక్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మంథని వార్త



## పారిశుధ్య కార్మికులందరూ ఆరోగ్య పట్ల జాగ్రత్తలు పాటించాలి

### -ముత్తారం వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు

ముత్తారం, ప్రభాతవార్త:



పారిశుధ్య కార్మికులందరూ ఆరోగ్య పట్ల జాగ్రత్తలు పాటించాలని, తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు సూచించారు. ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఎంపిడిఓ సురేష్ ఆధ్వర్యంలో ముత్తారం, అడవి శ్రీరాంపూర్ గ్రామ పంచాయతీ వర్కర్లకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా బీపీ, షుగర్ పరీక్షలతో పాటు రక్త నమూనాలు సేకరించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముత్తారం, అడవి శ్రీరాంపూర్ గ్రామ పంచాయతీ సెక్రటరీలు, కారోబార్లు, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, స్టాఫ్ నర్స్ నరసమ్మ, మహిళా ఆరోగ్య కార్యకర్త స్రవంతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దొంతి రెడ్డి లలిత రెడ్డి పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిలో పంచాయతీ సిబ్బంది సేవలు ప్రశంసనీయం

### -మచ్చుపేట సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్

ముత్తారం, ప్రభాతవార్త:



గ్రామ అభివృద్ధిలో పంచాయతీ సిబ్బంది సేవలు ప్రశంసనీయమని మచ్చుపేట సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష ్మణ్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామ పంచాయతీలో ఆదివారం సిబ్బందికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష ్మణ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, పరిశుభ్రత పనుల్లో విశేషంగా పనిచేస్తున్న సిబ్బందిని అభినందించారు. ప్రభుత్వ పథకాలు, పారిశుధ్య కార్యక్రమాలు ప్రజలకు చేరవేయడంలో సిబ్బంది కృషి కీలకమని, గ్రామాన్ని పరిశుభ్రంగా, అభివృద్ధి దిశగా తీసుకెళ్లడంలో మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష ్మణ్ బాబు, వార్డు సభ్యులు కళావేనా దేవరాజు, బంధరపు సాగర్, దుండే జ్యోతి రాణి, మదాసి వనజ పాల్గొన్నారు.

# కుల మతాలకు అతీతంగా వేములవాడ అభివృద్ధి

## - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ పట్టణ అభివృద్ధిలో కుల మతాలకు అతీతంగా సేవలు అందిస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ మున్సిపల్ అయ్యోరుపల్లి సమీపంలో ఆదివారం ఆరే క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో శివాజీ భవన్ నిర్మాణానికి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవా ధృక్పథంతో రాజన్న భక్తులకు నిత్యాన్నదానం అందించేందుకు శివాజీ భవన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, భవన నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. సుమారు 54 కులాలను గుర్తించి, ఒక్కో సంఘ భవనానికి 5లక్షల రూపాయల వరకు కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఆరె క్షత్రియ సంఘం



కమిటీ ఏర్పాటు చేసిన భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ రాకేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలున్నారు.

# మండలంలో పెద్దపులి కలకలం... ఆవును చంపి తిన్న పెద్దపులి

## అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ సూచన

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండ లంలోని సూరంపేట గంగారం తండా సమీప అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచారం స్థానికుల్లో భయాం దోళనకు గురి చేసింది. శనివారం రాత్రి తేజావత్ నారణ్య తండ్రి బిక్నాకు చెందిన వ్యవసాయ పొలం వద్ద ఉన్న ఆవుపై పెద్దపులి దాడి చేసి చంపి తిన్న ఘటన వెలుగులోకి వచ్చింది. ఆదివారం ఉదయం పశువును పరిశీలించిన రైతు ఈ విషయాన్ని గ్రామస్తులకు తెలియజేయగా, వారు వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు సంఘటన



స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఆవు మృతికి పెద్దపులి దాడే కారణమని అధికారులు నిర్ధారించారు. ఈ ఘటనతో పరిసర గ్రామాల ప్రజలు భయాం దోళనకు గురవు తున్నారు. అటవీ ప్రాంతాల సమీపంలో నివ సించే ప్రజలు రాత్రి వేళల్లో బయటికి వెళ్లే టప్పుడు జాగ్రత్తలు పాటించాలని, పశువు లను సురక్షి తంగా కాపాడుకోవాలని అటవీ శాఖ అధికారులు సూచించారు.

# శాత్రాజుపల్లి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో సన్మానం

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికైన ఏనుగు జ్యోతి తిరుపతి రెడ్డి, పశు సంవర్ధక శాఖలో పదవీ విరమణ పొందిన ఆళ్ల స్వామి రెడ్డిలను శాత్రాజుపల్లి గ్రామ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఏనుగు జ్యోతి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, మొదటి, 2వ వార్డుల మధ్య తేడా లేకుండా గ్రామాభివృద్దే ధ్యేయంగా పని చేస్తానని హామీ ఇచ్చారు. పశు సంవర్ధక శాఖ నుంచి పదవీ విరమణ పొందిన ఆళ్ల స్వామి రెడ్డి మాట్లాడుతూ చదువు ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు కొమ్ముల స్వామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి అన్నాడి జనార్ధన్ రెడ్డి, సంఘ బాధ్యులు, సభ్యులున్నారు.

# ఘనంగా పోచమ్మ బోనాలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

సుల్తానాబాద్ మండలంలోని మంచరామి గ్రామం, మున్సిపల్ పరిధిలోని శాస్త్రి నగర్‌లో పోచమ్మ బోనాల వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంచరామి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మి తిరుపతి ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి బోనాల వేడుకలు నిర్వహించగా మహిళలు సంప్రదాయ బోనాలతో ఆలయానికి చేరుకుని భక్తి శ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పాల్గొని పోచమ్మ తల్లిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఇక శాస్త్రి నగర్‌లో నిర్వహించిన పోచమ్మ బోనాల వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రాంత ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు. వేడుకల్లో స్థానిక నాయకులు, మహిళలు, యువకులు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తుంగూర్ గ్రామంలో పల్స్ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం...

## గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం ప్రతి నెల వైద్య శిబిరాలు ఏర్పాటు

## గ్రామ సర్పంచ్ అర్షకోట రాజగోపాల్ రావు

**బీర్పూర్ ప్రభాత వార్త:** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని తుంగుర్



గ్రామంలో గ్రామ ప్రజల సౌకర్యార్థం గ్రామ సర్పంచ్ అర్షకోట రాజగోపాల్ రావు అధ్వర్యంలో ప్రజా పాలనలో భాగంగా పల్స్ హాస్పిటల్ వారిచే ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు గ్రామపంచాయతీ సిబ్బందికి మెడికల్ పరీక్షలు నిర్వహించినరు. ఈ శిబిరంలో అన్ని రకాల ఆర్థో న్యూరో పెయిన్ కంట్రోలింగ్ కు జబ్బులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను అందజేశారు. ఈ సందర్భంగా అల్ఫా హాస్పిటల్ యాజమాన్యం మాట్లాడుతూ వారి ఆసుపత్రిలో కీళ్ల నొప్పులకు, వాతం, మోకాళ్ళ అరుగుదల, కు మరియు అన్ని రకాల జబ్బులకు ప్రత్యేక స్పెషలిస్ట్ డాక్టర్లచే చికిత్స చేయబడునని అల్ఫా హాస్పిటల్ వైద్యులు సంతోష్ కుమార్, ఆనంద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రావు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉండకూడదని ప్రతినెల ఆరోగ్య క్యాంపులు ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నామని అందులో భాగంగానే ఆల్ఫా హాస్పిటల్ వైద్యులచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామంలో ప్రజలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు రాకుండా గ్రామానికి వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేయడానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుకు కృషి చేసిన ను గ్రామ ప్రజలు యువకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రావు, ఉప సర్పంచ్ శీలం లింగన్న, వార్డు మెంబర్ బండారి తిరుపతి, మరియు ఆస్పత్రి వైద్యులు డాక్టర్ కే .ఆనంద్ కుమార్ ముంబై, కే సంతోష్ కుమార్ న్యూరో మరియు వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# తుంగతుర్తి ఎమ్మెల్యే వ్యాఖ్యల పట్ల నిరసన

ధర్మపురి,ప్రభాతవార్త:



తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యుల్ బ్రాహ్మణుల పట్ల అసభ్య పరుష పద జాలంతో వ్యాఖ్యానించారంటూ ధర్మపురికి చెందిన బ్రాహ్మణులు ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న మాట్లాడుతూ ఈ నెల 12 న మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ పదవి ప్రమాణ స్వీకారం సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే శామ్యూల్ తన ప్రసంగంలో బ్రాహ్మణులను, హిందూ సంస్కృతిని కించపరిచారని విమ ర్శించారు. ఎమ్మెల్యే స్థాయిలో ఉండి బాధ్యత రహితంగా మాట్లాడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సంగనభట్ల సంతోషి, శ్రీ గాయత్రి బ్రాహ్మణ నిత్యాన్న సత్రం అధ్యక్షులు కొరిడె దత్తాత్రి , బ్రాహ్మణ సంఘం, శారద మహిళా మండలి, అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# ముస్లిం మహిళలకు రామకృష్ణ రంజాన్ తోఫా



వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఆదివారం ముస్లిం మహిళలకు బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ రంజాన్ తోఫా ఇచ్చారు. దాదాపు 100 మంది ముస్లిం మమిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ బిజెపి ముస్లింలకు వ్యతిరేకం కాదన్నారు. దేశాన్ని ప్రేమించని వాళ్లని మాత్రమే బిజెపి వ్యతిరేకిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రేగుల మల్లికార్జున్, మున్సిపల్ కౌన్సిలర్లు కుమ్మరి శంకర్, రేగుల శ్రీకాంత్, బోనాల సాగరిక, బిజెపి నాయకులు గొడిసెల శ్రీనివాస్ గౌడ్, చిక్కుడు మల్లేశం, శేకర్, పట్టణ అధ్యక్షుడు శ్రీధర్, మైనారిటీ నాయకులు దూలే పాషా తదితరులున్నారు.

# శ్రీనివాస, ఆంజనేయ,భవాని, శంకర, దేవాలయంలో శ్రీనివాసుని కళ్యాణం మహోత్సవం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



జిల్లా కేంద్రం టవర్ సర్కిల్ కూరగాయల మార్కెట్ లోని, శ్రీ శ్రీనివాస, ఆంజనేయ, భవాని, శంకర, దేవాలయంలో, ప్రతి మాసం, వెంకటేశ్వర స్వామి జన్మ నక్షత్రమైన శ్రవణా నక్షత్రం పురస్కరించుకొని, శ్రీదేవి, భూదేవి, సమేత శ్రీ శ్రీనివాసుని కళ్యాణం ఘనంగా జరిగింది. ప్రతి శనివారం ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు సత్సంగం భజనలు జరుగుతాయని తెలిపారు. గత ఐదు నెలలుగా ప్రతి శ్రవణా నక్షత్రం రోజు, స్వామి వారి కళ్యాణం జరుగుతుంది. అనంతరం వచ్చిన భక్తులందరికీ తీర్థ, ప్రసాదం, అనంతరం, అన్న ప్రసాదం అందించారు. ఈనాటి కార్యక్రమంలో ఆలయ ఈవో సంగెం సురేందర్, ఆలయ అధ్యక్షుడు బాసెట్టి లవ కుమార్, మంచాల రాంగోపాల్, గౌరిశెట్టి రాజు, ఆలయ ప్రధాన అర్చకులు రాజన్న శర్మ, రుద్రంగి గోపాలకృష్ణ శర్మ, సూరజ్ శర్మ, శశాంక మోళి శర్మ, రాఘవేంద్ర శర్మ, భార్గవ్ శర్మ, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, మరియు కార్యవర్గ సభ్యులు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సారూ..రోడ్డు బాగు చేయండి..!

◆గుంతల రోడ్లపై ఆర్టీసీ బస్సు నడపలేమన్న డిఎం

◆ఆ రోడ్డుపై ప్రయాణం నరకానికి బోర్డు..

◆ఈఈకి మొరపెట్టుకున్న రెండు గ్రామాల సర్పంచ్‌లు

◆నిత్యం అవస్థలు పడుతున్న వాహనదారులు.

మానకొండూర్, ప్రభాతవార్త:







అడుగడుగున గుంతలు, ఆ గుంతల రోడ్డు పై ప్రయాణం చేయాలంటే నరకప్రాయంగా మారింది. ఈ రోడ్డు వెంట ప్రయాణించాలంటే నరకానికి బోర్డు వేసుకున్నట్లు ఉందని భయాందోళనలకు గురవుతున్నారని, పలుమార్లు వాహనదారులకు ప్రమాదాలు కూడా చోటుచేసుకున్నాయి. ఈ గుంతల మయమైన రోడ్డు వెంట ఆర్టీసీని బస్సును నడపలేమని డిపో మేనేజర్ చెబుతున్నారని, వెంటనే మా సమస్యను దృష్టిలో ఉంచుకొని రోడ్డును బాగు చేయాలని ఆర్అండ్ బి ఈ ఈ నరసింహచారిని రోడ్డు బాగు చెయ్యండి సారు అంటూ వెల్ది, లక్ష్మీపూర్, గ్రామాల సర్పంచులు పెంచాల కిషన్ రావు, ఎడ్ల సత్యనారాయణ మొరపెట్టుకున్నారు. మానకొండూరు నుండి వేగురుపల్లి కి వెళ్లే ప్రధాన రహదారి పై పడ్డ గుంతలను పూడ్చి, రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని మండల వెల్ది గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ రావు, లక్ష్మీపూర్ గ్రామ సర్పంచ్ ఎడ్ల సత్యనారాయణ ఆర్ అండ్ బి శాఖ ఈఈ నరసింహ చారి ని కలసి తమ సమస్య ను విన్నవించుకున్నారు. మానకొండూర్ గ్రామం నుండి శ్రీనివాస్ నగర్, వైపుగా వెల్ది వేగురుపల్లి కి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా అడుగడుగునా గుంతలు ఏర్పడి ప్రయాణించాలంటే ద్విచక్ర వాహనాల దారులు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని ప్రయాణం చేస్తున్నారు. లింగాపూర్ నుండి వెల్ది గ్రామం నుండి లక్ష్మీపూర్ కు వెళ్లే ప్రధాన రహదారి పై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి గుంతల్లో వాహనాలు అదుపుతప్పి పడి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్యే రసమయి ఏనాడు రోడ్డు మరమ్మత్తులను చేపట్టలేదన్నారు. పల్లెల్లో నుండి కరీంనగర్ పట్టణానికి అత్యవసర వేల వైద్య సేవల కోసం గర్భని, బాలింతలు వాహనంలో వెళ్లాలంటే ఆ గుంతల రోడ్డుపై సుమారు గంటకు పైగా సమయం పడుతుందని, ఆస్పత్రికి చేరేంతవరకు ప్రాణాలు ఉంటాయో పోతాయేమోనని క్షణ..క్షణం.. భయం. భయంగా మారిం దన్నారు. ఎన్నికలవేళలో ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనా రాయణ ప్రచారంలో భాగంగా లక్ష్మీ మ్రపూర్ గ్రామ హనుమాన్ టెంపుల్ సాక్షిగా తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మొదటి ప్రాధాన్యతగా మానకొండూరు నుండి వేగురుపల్లి వరకు రెండు రోడ్డు ల నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చి రెండేళ్లు గడుస్తున్న కనీస మరమ్మత్తులు కూడా చేపట్టడం లేదని రెండు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. పదేళ్లలో ప్రజా సమస్యలను పట్టించుకోక పోతేనే బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పి మార్పు కోసం కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపించుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజా సమస్యలను పట్టించుకునే నాధుడే లేరన్నారు. గుంతల రోడ్లతో ఆర్టీసీ బస్సు ను నడిపించలేమని ఇటీవల కరీంనగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ స్వయంగా లక్ష్మీపూర్ గ్రామానికి విచ్చేసి ప్రధాన రహదారి మరమ్మత్తులు చేపట్టుకుంటేనే ఆర్టీసీ బస్సు లు నిలిపివేస్తామని, లేదంటే నడపడం మాతో కాదని వెల్ది, లక్ష్మీపూర్ గ్రామాల సర్పంచులు కిషన్ రావు, ఎడ్ల సత్యనారాయణ కు డిఎం సూచించారు. పదో తరగతి పరీక్షలు ఉన్నందున విద్యార్థులకు ఇబ్బందులు ఏర్పడకుండా పరీక్షలు పూర్తయింతవరకు ఆర్టీసీ బస్సు కొనసాగించాలని డిపో మేనేజర్ కు రెండు గ్రామాల సర్పంచులు విన్నవించారు. గుంతల రోడ్డుతో నరకయాతనగా మారిన ప్రజల సమస్యల పక్షాన రెండు గ్రామాల సర్పం చులు ఆర్ అండ్ బి ఈ ఈ కి మొరపెట్టుకున్నారు. గ్రామాల అభివృద్ధి ఏమో కానీ, ముందుగా ప్రధాన రహదారిని నిర్మాణం చేపట్టి ప్రజా సమస్యల పరిష్కారం కోసం జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డు మరమ్మత్తులను చేపట్టాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. జిల్లా అధికారులు స్పందించకపోతే పలు గ్రామాల ప్రజలతో పెద్ద ఎత్తున కలెక్టర్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టి నిరసన వ్యక్తం చేస్తామని రెండు గ్రామాల సర్పంచులు హెచ్చరించారు.

# రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు

## నేటి నుండి 21వ తేదీ వరకు ఉత్సవాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



తెలుగు నూతన సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని గొల్లపల్లి మండలంలోని చిలువాకోడూరు గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రతి ఏటా నిర్వహించే జాతర ఉత్సవాలు నేటి నుండి ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు నేటి నుండి ఈ నెల 21వ తేదీ వరకు ఆరు రోజులపాటు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు దాసరి తిరుపతి గౌడ్ మరియు కమిటి సభ్యులు తెలిపారు. జాతర ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చలువ పందిళ్లు, త్రాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఉత్సవాలు సోమవారం పుణ్యవచనం కార్యక్రమంతో ప్రారంభమై, స్వామివారి కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. మంగళవారం అష్టబలి, స్థానిపాకం, బుధవారం నాగవెల్లి, గురువారం ఉగాది పర్వదినం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నూతన సంవత్సర పంచాంగ శ్రవణం మరియు స్వామివారి ప్రత్యేక సేవలు జరుగుతాయి. శుక్రవారం రథోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎడ్లబండ్ల పోటీలు నిర్వహించి, అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తారు. అలాగే సాయంత్రం ఆలయం చుట్టూ ఎడ్లబండ్ల ప్రదకిణ నిర్వహించి, రాత్రి స్వామివారి ఏకాంత సేవతో జాతర ఉత్సవాలు ముగియనున్నాయి. జగిత్యాల, ధర్మారం ప్రాంతాల నుండి బస్సుల సౌకర్యం ఉందని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జాతర ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందాలని ఆలయ కమిటీ అధ్యక్షులు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు దాసరి తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షులు సింగారపు కొమరయ్య, ఉపసర్పంచ్ దీటి మహేష్ కోరారు.

# చేపల కోసం చెరువు నీటిని తోడేస్తున్నారు

⊙ప్రతి సంవత్సరం ఇదే తంతుగా కొనసాగుతున్న వైనం

చిగురుమామిడి, ప్రభాత వార్త:



చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూరు గ్రామంలోని ఊర చెరువు నీటిని చేపల కోసం రహస్యంగా తోడేస్తున్నారు. గ్రామంలోని ఊర చెరువులో చేపల పెంపకం కోసం లక్షలాది రూపాయల ఒప్పందంతో కాంట్రాక్టర్ కు ఇచ్చినట్లు సమాచారం. సదరు కాంట్రాక్టర్ చెరువులోని నీటిని తోడేసిన తర్వాత యథేచ్ఛగా చెరువులోని చేపలను పట్టుకోవడానికి వీలవుతుందని ఉద్దేశంతో ఆదివారం రోజు ఎవరికి తెలియకుండా గుట్టుగా 10 మోటార్ల సహాయంతో చెరువులోని నీటిని యథేచ్ఛగా తోడడం ప్రారంభించారు. ఇట్టి విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఘటన స్థలానికి వెళ్లి చూడగా పైపుల ద్వారా నీటిని చెరువులో నుంచి బయటకు పంపించే ప్రక్రియను అడ్డుకున్నారు. వెంటనే పైపులను తీసి గట్టుమీద పడవేశారు. స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ప్రతి సంవత్సరం ఇదే తంతుగా కొనసాగుతున్న ఈ వైనం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేసవి కాలం సమీపిస్తున్న వేళ చెరువులోని నీటిని తోడు వేయడం వలన నీటి ఎద్దడితో ఇబ్బందులు పడవలసి వస్తుందని గ్రామస్తులు, రైతులు ఆరోపిస్తున్నారు. కొంతమంది రైతులు ప్రభాతవార్తతో మాట్లాడుతూ చెరువులోని చేపల్ని మాత్రమే పట్టుకోవాలని చెరువు నీటిని రహస్యంగా తోడి వేయడం అనేది ఆపాలని లేనిచో ఇట్టి తతంగంపై బాధ్యులైన అందరి మీద కలెక్టర్ గారికి ఫిర్యాదు చేస్తామని అంటున్నారు.

# కన్నతల్లే కసాయిగా మారింది..

## కూతురి ప్రేమపై కక్షతో

# పసికందును అమ్మేసింది!

◗జగిత్యాలలో దారుణం

◗ముంబైలో 50 వేలకు పసిబిడ్డ విక్రయం!

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:





కన్నతల్లి అంటే ప్రేమకు ప్రతిరూపం. కానీ ఇక్కడ ఆ తల్లే కసాయిగా మారింది. ప్రేమ వివాహం చేసుకుందన్న కక్షతో కూతురిని భర్త నుంచి విడదీయడమే కాకుండా, ఆమె గర్భాన పుట్టిన పసికందును అంగడి సరుకులా అమ్మేసింది. జగిత్యాల జిల్లాలో వెలుగుచూసిన ఈ అమానుష ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. వివరాలు ఇలా ఉన్నాయి జగిత్యాల మండలం తిప్పన్నపేటకు చెందిన అశ్విని, జగిత్యాల పట్టణానికి చెందిన సాయికుమార్ గత ఏడాది ఫిబ్రవరిలో ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. అయితే వీరి వివాహం అశ్విని తల్లికి ఇష్టం లేదు. కూతురు గర్భవతి కావడంతో, ప్రేమగా నటిస్తూ ఫార్మాలిటీస్ పేరుతో ఇంటికి తీసుకెళ్లింది. అక్కడే అసలు డ్రామా మొదలైంది. అశ్వినిని భర్తతో కలవనీయకుండా నిర్బంధించి, చిత్రహింసలకు గురిచేసింది. ఎవరికీ అనుమానం రాకుండా అశ్వినిని జగిత్యాల నుంచి ముంబైకి తరలించారు. అక్కడ ఆమె మగబిడ్డకు జన్మనివ్వగానే, తల్లి, ఆమె బావ కలిసి ఆ పసికందును 50 వేల రూపాయలకు గుర్తుతెలియని వ్యక్తికి విక్రయించారు. బిడ్డ ఏడి అని అడిగితే పొంతన లేని సమాధానాలు చెబుతూ అశ్వినిని తిరిగి జగిత్యాలకు తీసుకొచ్చారు. ఇటీవల వారి బారి నుంచి అతికష్టమ్మీద తప్పించుకున్న అశ్విని, తన భర్త సాయికుమార్‌ను చేరుకుని జరిగిన ఘోరాన్ని వివరించింది. కన్నబిడ్డను అమ్ముకున్న కసాయిల నుంచి తన బాబును కాపాడాలని ఈ నెల 7వ తేదీన జగిత్యాల రూరల్ పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలి ఫిర్యాదుతో కదిలిన పోలీసులు. అశ్విని తల్లి, బావపై కేసు నమోదు చేశారు. అసలు ఆ పసికందు ఇప్పుడు ఎక్కడ ఉన్నాడు? కొనుగోలు చేసిన వ్యక్తులు ఎవరు? అనే కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు.

